VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QEAC No. E334
://www.victoriaoverseas.com

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 5 సంచిక: 52, పేజీలు - 08
శనివారం, జులై 26, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక HYDERABAD

## హెచ్‌సీఏ ప్రధాన కార్యదర్శి దేవరాజ్ అరెస్టు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న అవినీతి వ్యవహారాల కేసులో సంస్థ ప్రధాన కార్యదర్శి దేవరాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సీఐడీ అధికారులు అతడిని పుణేలో అదుపులోకి తీసుకున్నారు. హెచ్‌సీఏ అక్రమాల కేసులో దేవరాజ్ ఏ2గా ఉన్నారు. తాజా అరెస్టుతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య ఆరుకు చేరింది. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును పోలీసులు ఇదివరకే అరెస్టు చేశారు. నకిలీ పత్రాలను సమర్పించి ఆయన అధ్యక్ష పదవిని పొందినట్లు ఆరోపణలు రావడంతో అరెస్టు చేసినట్లు సీఐడీ అధికారులు పదిహేను రోజుల క్రితం వెల్లడించారు. ఆయనతో పాటు మరో నలుగురిని కూడా అదుపులోకి తీసుకున్నారు. తాజాగా మరొకరిని అరెస్టు చేశారు.

## తెలంగాణలో ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

**– ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ సీఎస్**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్

2లో..

## 24 గంటలు, 365 రోజులు భారత్ అప్రమత్తంగా ఉండాలి

**– సీడీఎస్ అనిల్ చౌహాన్**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారతదేశం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, పాకిస్థాన్ ఎటువంటి దుస్సాహసానికి ఒడిగట్టినా మన దళాలు 365 రోజులు, 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, సాంకేతికత అభివృద్ధి

2లో..

## కేంద్రం మౌనం..

**ధన్‌ఖడ్‌కు విపక్షాల వీడ్కోలు విందు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు ప్రతిపక్షాలు వీడ్కోలు విందు ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అనారోగ్య కారణాల దృష్ట్యా ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా

2లో..

# ముంచుకొస్తున్న అంటువ్యాధుల ముప్పు

- అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి
- అంటువ్యాధుల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి
- దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టాలి
- పరిసర ప్రాంతాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి.
- పానీపూరితో ప్రమాదకర అంటువ్యాధులు
- మురుగు నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- రోడ్డు పక్కల ఉండే తినుబండారాలతో అంటువ్యాధుల వ్యాప్తి
- అంటువ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వర్షాకాలం వచ్చిందంటేనే అంటువ్యాధుల ప్రభావం అధికమవుతుంది. గతవారం రోజులుగా రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు మరింత త్వరగా వ్యాపించే ప్రమాధం పొంచి ఉంది. క్రమేపి సీజనల్ వ్యాధుల లక్షణాలతో భాధపడే వారి సంఖ్య పెరుగుచున్నాయని వైద్యాధికారులు తెలుపుచున్నారు. ఈ నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణ కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకొని సంబందిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో వైద్య ఆరోగ్య శాఖ అమలు చేస్తున్న కార్యాచరణపై ప్రజలకు అవగాహణ కల్పించి అప్రమత్తం చేయాల్సి ఉంది.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాధం అధికంగా ఉంటుంది. నిల్వ ఉండే నీరు, కలుషిత నీరు, ఆహారం, అపరిశుభ్రత, దోమలు, ఈగలు, కీటకాలు, పందులు, తదితర జంతువుల ద్వార టైఫాయిడ్, కలరా, చికెన్‌గున్యా, మలేరియా, డెంగ్యూ, మెదడువాపు, విషజ్వరాలు, పైలేరియా, వీరోచనాలు, తదితర అంటువ్యాధులు వ్యాపిస్తాయి. అలాగే పూట్‌పాత్‌లపై విక్రయించే చిరుతిండ్లు, పానీపూరీతో, అంటువ్యాధులు ప్రబలే ప్రమాధం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక బహిరంగ మల, మూత్ర విసర్జనతో అంటువ్యాధులు ప్రబలుతాయని, అంటువ్యాధులు ప్రబలేందుకు అవకాశం ఉన్న పదార్థాలు, ద్రవాలపై వాలిన కీటకాలతో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అలాగే ప్రధానంగా వ్యక్తిగత, పరిసరాల అపరిశుభ్రత అంటువ్యాధుల వ్యాప్తికి దోహధ పడతాయి.

### సమన్వయంతో పనిచేయాలి

అంటువ్యాధుల నివారణకు వైద్యారోగ్యశాఖతో పాటు స్త్రీ, శిశు సంక్షేమశాఖ, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక సంస్థలు సమన్వయంగా పని చేస్తున్నను ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. అంటువ్యాధులు అరికట్టేందుకు పటిష్టమైన ప్రణాళికను రూపొందించుకొని సంబంధిత శాఖల సమన్వయంతో సమీక్ష సమావేశాలు నిర్వహించి అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### పొంచిఉన్న సీజనల్ వ్యాధుల ముప్పు

వాతావరణంలో వస్తున్న మార్పులతో జనాలు విష జ్వరాలకు గురవుచున్నారు. ఉష్ణోగ్రతల్లో వస్తున్న మార్పులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికి తోడు లోపించిన పారిశుధ్యం ప్రధాన కారణంగా మారింది రోడ్లపైనే మురికి నీరు నిల్వడంతో దోమలు, ఈగలు వృద్ధి చెందడంతో అంటురోగాలు విజృంభించే ప్రమాధం ఉంది. అయితే వైద్యశాఖ ముందు జాగ్రత్తలతో జ్వరాలను నియంత్రించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### సీజనల్ వ్యాధులు

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో డ్రైనేజీలలో పేరుకు పోయిన పూడికతో రోడ్లపైనే మురికినీరు నిలుస్తుంది. దీంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు వైరల్ వ్యాధుల భారిన పడే ప్రమాదం ఉంది. తలనొప్పి, గొంతునొప్పి, మలేరియా, టైఫాయిడ్, చికెన్‌గున్యా, విషజ్వరాలు, డెంగ్యూ, బోధకాలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయి.

### సాధారణ జ్వరం

మనిషి సాధారణ శరీర

2లో..

## ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర వల్లే ఓబీసీలు చరిత్ర రాయలేకపోతున్నారు

**ముందే కుల గణన చేయకపోవడం నా తప్పు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై లోక్సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మోదీని కొన్ని సార్లు కలిశానని, ఆయనలో అంతగా విషయం లేదని అంతా షోనేనని వ్యాఖ్యానించారు. ప్రధానిపై భారీగా హైప్ పెంచింది మీడియానేనని, ఆయనలో పెద్దగా విషయం లేదనే విషయం తనకు అప్పుడే అర్థమైందన్నారు. "ఇంతకుముందు ఎప్పుడు నేను ఆయనను కలవలేదు, కానీ ఈ మధ్యలో ఆయనను 2-3 సార్లు కలిశాను. అప్పుడే నాకు

2లో..

## విజయవాడ, విశాఖలకు మెట్రో కళ

**– మూడేళ్లలో మొదటి దశ పూర్తి**




అమరావతి (ప్రశ్న న్యూస్) మెట్రో రైల్ ప్రాజెక్ట్ ను రానున్న మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. 2014 ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం విశాఖపట్టణం,

2లో..

## తెలంగాణకు గేమ్ ఛేంజర్‌గా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్

**టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టండి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో టెక్స్ టైల్ రంగం అభివృద్ధికి అపార అవకాశాలున్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టి 'రైజింగ్ తెలంగాణ'లో భాగస్వామ్యం కావాలని తైవాన్ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం తైవాన్ టెక్స్ టైల్ ఫెడరేషన్(టీటీఎఫ్) అధ్యక్షుడు జస్టిన్ వాంగ్ నేతృత్వంలో 11 మంది ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'స్వల్ప కాలంలోనే టెక్స్ టైల్ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎదిగింది. రాష్ట్ర పారిశ్రామిక జీఎస్ వీఏ 2024-25లో రూ.2.77 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో టెక్స్ టైల్ రంగం కీలక పాత్ర పోషించింది. దేశంలోనే అత్యంత

2లో..

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవ్వండి

**ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం విస్తృత సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా సెప్టెంబర్ 30 నాటికి ఈ ఎన్నికల

2లో..

## సైన్యానికి మరో పవర్ ఫుల్ అస్త్రం

- డ్రోన్ నుంచి క్షిపణి ప్రయోగం సక్సెస్
- ప్రిసిషన్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌చేసిన డీఆర్డీవో
- కర్నూలులోని ఎన్ఓఏఆర్ నుంచి ప్రయోగం
- అత్యాధునిక సాంకేతికతలతో ఆయుధాలు తయారీ

2లో..



## ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి దశ

**కుప్పంలో 250 పేద కుటుంబాలను దత్తత తీసుకున్న చంద్రబాబు**




అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు ఐయామ్ మార్గదర్శి బ్యాడ్జిని అధికారులు చంద్రబాబుకు అందించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి పీ4 కార్యక్రమంపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

2లో..

## 'కన్వర్టెడ్ బీసీ' అనే పదాన్ని రేవంత్ రెడ్డి కొత్తగా తీసుకు వచ్చారు

**ఆయనకు గోబెల్స్ బహుమతి ఇవ్వాలని చురక**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ కాదంటూ బీసీ సమాజాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.

2లో..

## డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**ఏపీ, తెలంగాణ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎదురుదెబ్బ**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఏపీ, తెలంగాణ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజనపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్

2లో..

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి హైకోర్టులో చుక్కెదురు

**– ఇక రంగంలోకి దిగనున్న సీబీఐ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఐఏఎస్ ఆఫీసర్ శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో శుక్రవారం ఎదురుదెబ్బ తగిలింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో తనపై నమోదైనే కేసును కొట్టివేయాలంటూ ఆమె హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించాలని పిటిషన్‌లో శ్రీలక్ష్మీ కోరారు. ఐఏఎస్ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం సీబీఐ, ప్రతివాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుంది. తాజాగా ఆమె పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. మైనింగ్ కేసులో ఇదివరకే కోర్టు ఆమెను నిందితురాలిగా తేల్చింది. తెలంగాణ కోర్టు తీర్పు రావడంతో ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో

2లో..

## తెలంగాణలో ఉమ్మడి జిల్లాలకు
# ప్రత్యేక అధికారుల నియామకం

జిల్లాకు ఇలంబర్తి, రంగారెడ్డి – డి. దివ్య, ఆదిలాబాద్ సి. హరికిరణ్, నల్గొండ – అనితా రామచంద్రన్, నిజామాబాద్ – ఆర్. హనుమంతు, మహబూబ్‌నగర్ – రవి, కరీంనగర్ – సర్ఫరాజ్ అహ్మద్, వరంగల్ – కె. శశాంక్, మెదక్ – ఎ శరత్, ఖమ్మం – కె. సురేంద్ర మోహన్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన జిల్లాలను సందర్శించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిస్థితిని ఎదుర్కోవడానికి సంసిద్ధతపై అన్ని విభాగాలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆపద మిత్రులు, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సహాయం తీసుకోవాలని సూచించారు.

## 24 గంటలు, 365 రోజులు భారత్ అప్రమత్తంగా ఉండాలి

చెందిందని, సైన్యం కూడా ఎప్పటికప్పుడు వ్యూహాత్మకత, కార్యాచరణ, నైపుణ్యాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి సైన్యం పూర్తిగా అప్‌డేట్ అయి ఉండాలని సూచించారు. యుద్ధాల గతి మారిపోతోందని సీడీఎస్ వెల్లడించారు. భవిష్యత్తులో దళాల్లో ఇన్ఫో–టెక్‌తో పాటు స్కాలర్ వారియర్స్ కలగలిసి ఉంటారని అనిల్ చౌహాన్ అన్నారు. ఏం జరగబోతున్నా మనం ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు.

# కేంద్రం మౌనం..

చేయగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దానిని ఆమోదించారు. అయితే, ఆయన రాజీనామాకు ఇతర కారణాలు కూడా ఉండొచ్చని ప్రతిపక్షాలు అనుమానిస్తున్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల జరిగిన బీఏసీ సమావేశంలో ధన్‌ఖడ్‌కు వీడ్కోలు పలకాలని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ డిమాండ్ చేయగా, కేంద్రం ప్రభుత్వం స్పందించలేదని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు ఆయనకు వీడ్కోలు విందు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

## విజయవాడ, విశాఖలకు మెట్రో కళ

విజయవాడలలో మెట్రో రైల్ ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందన్నారు. ఫీజుబులిటీ రిపోర్టు స్టడీ చేయడానికి ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. కేంద్రం అనుమతించిన మేరకు మెట్రో రైల్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. విశాఖపట్టణంలో మెట్రో రైల్ కు టెండర్లు ఇవ్వడం జరిగిందని, నేడో, రేపో విజయవాడ మెట్రోకు టెండర్లు పిలవటం జరుగుతుందని నారాయణ తెలిపారు. కేంద్రం మెట్రో రైల్ నిర్మాణానికి పాలసీ మార్చిందని మారిన పాలసీ ప్రకారం మెట్రో నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. అందుకనుగుణంగా నిన్న జరిగిన కేబినెట్ భేటీలో మెట్రో రైల్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా 20 శాతం, కేంద్రం వాటాగా 20, మిగతాది కేంద్రం అనుమతితో సాఫ్ట్ లోన్ ను 30 సంవత్సరాల కాలపరిమితితో తక్కువ వడ్డీ రేటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి కేంద్రం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పీజుబులిటీ చేపట్టి మెట్రో రైల్ నిర్మాణాన్ని చేపట్టకుండా పక్కన పడేసిందన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. మెట్రో రైళ్ల నిర్మాణాలను బెంగళూరు, హైద్రాబాద్, నాగపూర్ తదితర ప్రాంతాల్లో చేపట్టడం జరిగిందని నారాయణ తెలిపారు. జంక్షన్స్ వద్ద ట్రాఫిక్ కు ఏవిధమైన ఆటంకాలు ఏర్పడకుండా మొదటి ఫ్లైఓవర్ పై ట్రాఫిక్ వాహనాలు, రెండో ఫ్లైఓవర్ పై మెట్రో ట్రైన్ వెళ్లేలా నిర్మాణాలు ఉంటాయని దీనివల్ల వాహనాదారులకు ఏ విధమైన ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా ప్రయాణించవచ్చని నారాయణ తెలిపారు. విశాఖపట్టణం మెట్రో రైల్ నిర్మాణాలు విశాఖపట్టణం మహానగర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రెండు పేజీల్లో పనులు చేపట్టడం జరుగుతుందని మొదటి పేజ్ లో మొత్తం 46 కిమీ మెట్రో లైన్ నిర్మాణం 42 స్టేషన్లతో మొత్తం రూ. 11,490 కోట్ల అంచనాతో మూడు క్యారిడార్ల లో మెట్రో రైల్ నిర్మాణం. మొదటి కారిడార్ ను స్టీల్ ప్లాంట్ గేటు నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34.40 కిమీ మెట్రో లైను 29 స్టేషన్ల తో నిర్మాణం... రెండో కారిడార్ గురుద్వారా జంక్షన్ నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకు 5.7 కిమీ మెట్రో లైను ఆరు స్టేషన్ల తో నిర్మాణం, కారిడార్ మూడు ను తాడిచెట్ల పాలెం నుంచి చినవాల్తేరు వరకు 6.75 కిమీ మెట్రో లైను 7 మెట్రో స్టేషన్లతో నిర్మాణాలు చేపట్టనున్నారు. విజయవాడ మెట్రో ను రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్డీఏ) ఆధ్వర్యంలో మొదటి పేజ్ ను రూ. 10,118 కోట్ల అంచనా వ్యయంతో 32.40 కిమీ మేర నిర్మాణం. మొదటి కారిడార్ ను 25.9 కిమీ ను పండిట్ నెహ్రూ బస్టేషన్ నుంచి గన్నవరం ఎయిర్ పోర్టు వరకు రెండో కారిడార్ ను పండిట్ నెహ్రూ బస్టేషన్ నుంచి పెనమలూరు వరకు చేపట్టనున్నారన్నారు. విశాఖ, విజయవాడ మెట్రో రైళ్ల నిర్మాణం, పర్యవేక్షణ, సాంకేతిక సహకారం కోసం కన్సల్టెన్సీతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణా రెడ్డి ల మధ్య అవగాహన ఒప్పందాన్ని మంత్రి నారాయణ సమక్షంలో ఒప్పందంపై సంతకాలు చేసిన ప్రతినిధులు. విజయవాడ మెట్రో డిజైన్ లు, సాంకేతికత, పనుల పర్యవేక్షణ కు టిప్సాతో, విశాఖ కు శిస్ట్రా కన్సల్టెన్సీలతో ఎంఓయూ కుదుర్చుకున్నామని తెలిపారు.

## ముంచుకొస్తున్న అంటువ్యాధుల ముప్పు

ఉష్ణోగ్రత 98.6 డిగ్రీలుగా ఉంటుంది. 100 డిగ్రీలు ఉంటే స్వల్పంగాను, 102 డిగ్రీలు లోపు ఉంటే సాధారణ జ్వరంగాను, 104 డిగ్రీలు దాటితే ప్రమాధకరమైన జ్వరంగాను పరిగణించాలని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు.

### డెంగ్యూ లక్షణాలు

భాధితులకు 104 డిగ్రీలు జ్వరం, తలనొప్పి, కడుపునొప్పి, కీళ్లనొప్పులు కండరాల నొప్పులు, చర్మంపై ఎర్రటి దద్దుర్లు వస్తాయి. జ్వరం 105 డిగ్రీలకు చేరుకుంటే రోగి కోమాలోకి వెళ్ళే పరిస్థితి ఏర్పడుతుంది.

### విష జ్వరాలు

ఒళ్ళు నొప్పులు, జలుబు, తుమ్ములతో జ్వరం వస్తుంది. వారం రోజుల పాటు జ్వరం తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది. తలనొప్పి, చలి, నీరసం విషజ్వరాల ప్రధాన లక్షణం.

### మలేరియా

మలేరియా వ్యాధికి ముందు జ్వరం లక్షణాలు కనిపిస్తాయి. సాయంత్రం కాగానే జ్వరం తగ్గుతుంది. విపరీతంగా చలి, వణుకు వస్తాయి. చేతులు, కాళ్ళు తిమ్మిర్లుగా ఉంటాయి. వాంతులు, విరేచనాలు అవుతు ఆకలి సరిగా ఉండదు. భాధితులు పూర్తిగా నీరసించి పోతారు.

### దోమలను అరికట్టే విధానం

ఇంటి పరిసర ప్రాంతాలలో వర్షం నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈగలు, దోమలు ముసరకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో కిరోసిన్ ఆయిల్ స్ప్రే చేయాలి.
తప్పనిసరిగా దోమ తెరలను ఉపయోగించుకోవాలి. మురికి నీరు నిల్వ ఉండకుండా క్రమంగా డ్రైనేజీలలో పూడిక తీస్తుండాలి. మురికి నీరు నిలిచినచో దోమలు పెరిగే ఆస్కారం ఉంటుంది.

### ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలి

రోగాలు వ్యాపించకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి. కాచి వడపోసిన నీటిని త్రాగాలి. రోడ్డు పక్కన అమ్మే తినుబండారాలు తినకూడదు. రోజు జ్వరం వచ్చి తగ్గుతుంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలి.

## ప్రముఖ జాతీయ చిత్రకారుడు నన్నుట రాజేశ్వర్ గంగపుత్రను సత్కరించించిన
## తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



హైదరాబాద్(ప్రశ్న)హైదరాబాద్ మహనగరంలోని మాదాపూర్ లో గల చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరిలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యములో ప్రముఖ జాతీయ చిత్రకారుడు నన్నుట రాజేశ్వర్ గంగపుత్ర మీనం పేరుతొ మత్య సంపద వృత్తి పై సొంతంగా సోలో ఆర్ట్ ఎగ్జిబిషన్ ను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర సందర్శించారు ఈ సందర్భంగా నన్నుట రాజేశ్వర్ గంగపుత్రకు పుష్ప గుచ్చము అందజేసి శాలువాతో సత్కరించారు అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ రాజేశ్వర్ గంగపుత్ర మీనం పేరుతో మత్య సంపద వృత్తి పై సొంతంగా సోలో ఆర్ట్ ఎగ్జిబిషన్ చేయడం అభినందనీయమంటూ నిరుపేద సాంప్రదాయ మత్యకార గంగపుత్ర కులంలో జన్మించిన నన్నుట రాజేశ్వర్ గంగపుత్రకు రాష్ట ప్రభుత్వం తగిన గుర్తింపు అవకాశం కల్పించి తెలంగాణ భాష సాంస్కృతిక పర్యాటక శాఖల నుండి ప్రోత్సాహం అందించాలన్నారు

## తెలంగాణకు గేమ్ ఛేంజర్‌గా
# కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్

నాణ్యమైన పత్తి ఇక్కడే పండుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అభివృద్ధి చేసిన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్(కేఎంటీపీ) గేమ్ ఛేంజర్ గా మారింది. ప్రపంచ పటంలో తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తోంది' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

### తెలంగాణలో టెక్స్‌టైల్స్ రీ సైక్లింగ్‌కు మంచి అవకాశాలు

'కేఎంటీపీలో జిన్నింగ్, స్పిన్నింగ్, వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంటింగ్ అన్నీ ఒకే చోట పూర్తి చేసేలా అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశాం. టెక్స్ టైల్ దిగ్గజ కంపెనీలు యంగాన్, కైటెక్స్, గణేషా ఎకోస్పియర్ ఇప్పటికే పెట్టుబడులు పెట్టాయి. రవాణా సౌకర్యాలపరంగా కూడా ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుంది. హైదరాబాద్ %–% నాగ్ పూర్ %–% విజయవాడ ఇండస్ట్రియల్ కారిడార్ కు అనుసంధానంగా ఉంటుంది. ఫంక్షనల్ టెక్స్ టైల్స్, ఎకో %–% డైయింగ్, టెక్స్ టైల్ రీసైక్లింగ్ తదితర అంశాల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలున్నాయి' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

### తైవాన్ కంపెనీకి తెలంగాణ ప్రభుత్వం అనుకూలం

'అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణ పారిశ్రామికాభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. కస్టమైజ్డ్ ల్యాండ్ పార్సిల్స్, ప్లగ్ అండ్ ప్లే యూనిట్స్, నైపుణ్య మానవ వనరులు, సమర్థవంతమైన నాయకత్వం, స్థిరమైన ప్రభుత్వం, భౌగోళిక పరిస్థితులు పారిశ్రామికాభివృద్ధికి ఊతమిస్తున్నాయి. టెక్స్ టైల్స్, టెక్నికల్ టైక్స్ టైల్స్, ఎలక్ట్రానిక్స్ సిస్టం డిజైన్ అండ్ మానుఫ్యాక్చరింగ్(ఈఎస్ డీఎం), సస్టైనబుల్ మానుఫ్యాక్చరింగ్, ఇన్నోవేషన్ అండ్ ఆర్ అండ్ డీ తదితర రంగాల్లో తైవాన్ కంపెనీలకు తెలంగాణ అనుకూలంగా ఉంటుంది' అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### తెలంగాణ - తైవాన్ మాన్యుఫాక్చరింగ్ జోన్

తైవాన్ పారిశ్రామికవేత్తలు ముందుకొస్తే 'తెలంగాణ – తైవాన్ మాన్యుఫాక్చరింగ్ జోన్', ప్రత్యేక టైక్స్ టైల్ క్లస్టర్ లను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. టెక్స్ టైల్ రంగం అభివృద్ధికి టీటీఎఫ్ తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, రాష్ట్ర టైక్స్ టైల్స్ డైరెక్టర్ ధరణి, టీటీఎఫ్ సెక్షన్ చీఫ్ ఆర్థర్ చియాంగ్, తైవాన్ కు చెందిన టైనాన్ ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్, లీలీ గ్రూప్, ఆల్కేమీ తైవాన్ లిమిటెట్, సింగ్ యోంగ్ హెూ ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్, ఫార్ ఈస్టర్న్ న్యూ సెంచరీ కార్పోరేషన్, లిటిల్ కింగ్ గ్లోబల్ కంపెనీ లిమిటెడ్, యూ బంగ్ ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ కుట్ర వల్లే ఓబీసీలు
## చరిత్ర రాయలేకపోతున్నారు

అర్థమైంది. ఆయనలో విషయం లేదు. అంతా షో మాత్రమే. మోదీకి చాలా మంది ప్రాముఖ్యం ఇస్తారు. కానీ ఆయన పెద్ద సమస్యే కాదు. మీడియా ఆయనకు ఎక్కువ ప్రచారం ఇచ్చి హైప్ తెచ్చింది." అని రాహుల్ అన్నారు. భారతదేశ ఉత్పాదకశక్తికి ప్రతీకలు ఓబీసీలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశంలో ఓబీసీల చరిత్ర ఎక్కడుందని, ఎవరు రాశారని ప్రశ్నించారు. ఓబీసీల చరిత్ర రాయకపోవడం వెనుక ఆర్ఎస్ఎస్ కుట్ర ఉందని తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఓబీసీలు అన్నిరంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దిల్లీలో జరిగిన 'భాగీదారీ న్యాయ సమ్మేళన్'లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాహుల్ గాంధీకార్పొరేట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నారని, అదానీ ఓబీసీనా అని కేంద్రాన్ని నిలదీశారు. మీడియారంగంలో ఓబీసీలకు స్థానం ఎక్కడుందని విమర్శలు గుప్పించారు. దేశంలో ప్రతి ఒక్కరికీ కలలు సాకారం చేసుకొనే హక్కు ఉందని, రైతు కుమారుడు వ్యాపారవేత్త కావొచ్చని పేర్కొన్నారు. అవకాశాలు అందిపుచ్చుకొనే సామర్థ్యం అందరికీ రావాలన్నారు. తమ శక్తిని తెలుసుకోలేకపోవడమే కొందరి సమస్యగా చెప్పుకొచ్చారు. దేశంలో దళితుల చరిత్రను అంబేద్కర్ మాత్రమే అర్థం చేసుకున్నారని రాహుల్ వివరించారు. సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలమని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో తెలంగాణలో పకడ్బందీగా కులగణన చేపట్టారని, అభివృద్ధిలో విద్యదే కీలకపాత్ర అన్నారు. ఇంగ్లీషు నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపు అవుతాయన్నారు. కానీ బీజేపీ నేతలు మాత్రం ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రాంతీయ భాషలు ముఖ్యమే, అలాగే ఇంగ్లీషు కూడా కీలకమైన అని రాహుల్ అన్నారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్న వారు తమ పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని బీజేపీ నేతలను ప్రశ్నించారు.

## ఐఏఎస్ శ్రీలక్ష్మీ పాత్రపై సీబీఐ విచారణ చేపట్టనుంది.

**గతంలో సుప్రీంకోర్టు షాక్, ఇప్పుడు హైకోర్టులోను చుక్కెదురు** ఓబులాపురం కేసు నుంచి ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి బయటపడ్డారని అంతా అనుకున్నారు. కానీ కేసులో శిక్షలు ఖరారైన మరుసటి రోజే సుప్రీంకోర్టు ఆమెకు షాకిచ్చింది. ఈ కేసు నుంచి శ్రీలక్ష్మిని హైకోర్టు గతంలోనే డిశ్చార్జ్ చేసింది. అయితే హైకోర్టు తీర్పును పక్కన పెట్టిన సుప్రీంకోర్టు ఐఏఎస్ శ్రీలక్ష్మి పాత్రపై విచారణ చేయాలని ఆదేశించింది. త్వరలో విచారణ చేయాలని మే మొదటి వారంలోనే కోర్టు సీబీఐకి సూచించింది. కర్ణాటకకు చెందిన బిజినెస్ మ్యాన్ గాలి జనార్ధన్ రెడ్డికి సంబంధించిన ఓబులాపురం మైనింగ్ కేసులో అప్పటి ప్రభుత్వంలో మైనింగ్ శాఖ ఉన్నతాధికారిగా ఐఏఎస్ శ్రీలక్ష్మి ఉన్నారు. అవకతవకలకు పాల్పడి గాలి జనార్ధన్ రెడ్డికి అర్హత లేకపోయినా లీజులు కట్టబెట్టారని సీబీఐ ఆరోపించింది. ఆమె పలు తప్పిదాలు చేసినట్లు సీబీఐ కేసులు నమోదు చేసి విచారణ జరిపింది. గాలి జనార్ధన్ రెడ్డికి సహాయం చేసినందుకు ఆర్థిక ప్రయోజనాలు కూడా పొందినట్లుగా అభియోగాలు ఉన్నాయి. ఈ కేసుతో తనకు సంబంధం లేదని మొదట సీబీఐ కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ వేయగా, కోర్టు కొట్టి వేసింది. తరువాత హైకోర్టులో పిటిషన్ వేశారు. 2022లో హైకోర్టు ఆమెను కేసు నుంచి డిశ్చార్జ్ చేస్తూ తీర్పిచ్చింది.

### సుప్రీంను ఆశ్రయించిన సీబీఐ

తాము చూపించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకోకుడా హైకోర్టు శ్రీలక్ష్మీని కేసు నుంచి డిశ్చార్జ్ చేశారని సుప్రీంకోర్టులో సీబీఐ పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సుప్రీంకోర్టు మూడు నెలల్లోగా విచారణ చేయాలని సీబీఐకి సూచించింది. దాంతో శ్రీలక్ష్మీకి మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. ఓబుళాపురం మైనింగ్ కేసులో నిందితుడు గాలి జనార్ధన్ రెడ్డికి సీబీఐ కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. గాలి జనార్ధన్ రెడ్డితో పాటు శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్‌లతో పాటు ఓఎంసీ కంపెనీని సీబీఐ కోర్టు దోషులుగా తేల్చింది. ఇందులో ఏ1గా ఉన్న శ్రీనివాసరెడ్డి సహా నిందితులందరికీ 7 ఏళ్లు జైలుశిక్ష విధించారు. ఓఎంసీ కంపెనీకి లక్ష జరిమానా విధించారు. ఏపీ (అనంతపురం), కర్ణాటక సరిహద్దుల్లో పర్మిషన్ కు మించి ఐరన్ ఓర్ తవ్వేసి.. రాష్ట్ర సరిహద్దులు సైతం చెరిపేశారని కేసులున్నాయి. 2009లో సీబీఐ రంగంలోకి దిగింది. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ బళ్లారి నుంచి గాలి జనార్ధన్ రెడ్డిని అరెస్ట్ చేయగా.. కొన్నేళ్ల జైల్లో ఉన్న తరువాత బెయిల్ మీద వ్యాపారవేత్త విడుదలయ్యారు.

## డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోరు

పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ రోజు విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది. 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది.
ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల మిగతా రాష్ట్రాల నుంచి కూడా నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. కేంద్రపాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాలలో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టిసారించారన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, వివక్షం కాదని చెబుతూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## 'కన్వర్టెడ్ బీసీ' అనే పదాన్ని రేవంత్ రెడ్డి కొత్తగా తీసుకు వచ్చారు

రాహుల్ గాంధీ గురించి అడిగితే కాంగ్రెస్ నాయకులు ఏం చెబుతారని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, మోదీ కన్వర్టెడ్ బీసీ అనే పదాన్ని రేవంత్ రెడ్డి కొత్తగా తీసుకు వచ్చారని విమర్శించారు. అందుకు ఆయనకు గోబెల్స్ బహుమతి ఇవ్వాలని ఎద్దేవా చేశారు. రాష్ట్ర బీజేపీ కమిటీలో 20 పోస్టులు మాత్రమే ఉన్నాయని రామచందర్ రావు అన్నారు. ఎనిమిది మంది ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఏడుగురు కార్యదర్శులు, ఒక కోశాధికారి పోస్టు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ కుటుంబ పార్టీ అయినందువల్లే జంబో కమిటీ ఉంటుందని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లుగా తనకు ఎలాంటి రాష్ట్ర పదవి లేదని, ఇప్పుడు అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవ్వండి

ప్రక్రియను పూర్తి చేయాలని ఎస్ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా జిల్లా యంత్రాంగాలు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలను వేగవంతం చేస్తున్నాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన వనరుల లభ్యతను అంచనా వేయడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లకు కొన్ని సూచనలు చేసింది. ఆయా జిల్లాల్లో ఎన్నికలను ఎన్ని విడతల్లో నిర్వహించాల్సి ఉంటుంది అనే అంశంపై స్పష్టమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించింది. ఓటర్ల జాబితా తయారీ వంటి ప్రాథమిక అంశాలపై కూడా వివరాలు అందించాలని కలెక్టర్లను కోరింది. ఇది ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన కార్యాచరణను ఖరారు చేయడానికి దోహదపడుతుంది. ఈ సమగ్ర ప్రణాళికలు ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయడానికి సహాయపడతాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల సామగ్రిని సమకూర్చుకోవడం, పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై కూడా కలెక్టర్లు దృష్టి సారించాలని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించింది. మొత్తంగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలిపింది.

### హైకోర్టు ఆదేశాలు..

హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికలను కచ్చితంగా సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు ఎన్నికల నిర్వహణకు పూర్తిగా సిద్ధంగా ఉండాలని నిర్దేశించింది. హైకోర్టు ఆదేశాలను పక్కాగా పాటించి, నిర్ణీత గడువులోగా ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియలో పారదర్శకతను, నిష్పక్షపాతాన్ని పాటించడం అత్యంత ముఖ్యం. ప్రజాస్వామ్య ప్రక్రియలో స్థానిక సంస్థల ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరడంలో స్థానిక సంస్థలు వారధులుగా పనిచేస్తాయి. కాబట్టి సకాలంలో ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు, స్థానిక పాలన బలోపేతానికి దోహదపడుతుంది. ఈ ఆదేశాలతో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. అంతే కాకుండా జిల్లా యంత్రాంగాలు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సన్నాహాలను ప్రారంభిస్తాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి తెలంగాణ కేబినెట్‌లో చర్చించనున్నారు.

## సైన్యానికి మరో పవర్ ఫుల్ అస్త్రం

కర్నూల్ (ప్రశ్న న్యూస్) భారత తన రక్షణ సామర్థ్యాన్ని మరోసారి ప్రదర్శించింది. రక్షణ రంగ పరిశోధన అభివృద్ధి సంస్థ డ్రోన్ ద్వారా క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో ఉన్న నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్‌లో చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమమైంది. డ్రోన్ ద్వారా ప్రిసిషన్ గైడెడ్ మిసైల్–వీ3ని ను విజయవంతంగా పరీక్షించింది. ఈ సందర్భంగా డీఆర్డీఓను రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ అభినందించారు. ఈ ప్రయోగాలను భారత క్షిపణి సామర్థ్యాలకు 'గొప్ప ప్రోత్సాహకం'గా ఆయన అభివర్ణించారు. "భారత రక్షణ సామర్థ్యానికి ఇది ఒక ప్రధాన ప్రోత్సాహకంగా నిలిచింది రక్షణ రంగ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) యూఏవీ ద్వారా ప్రయోగించే ఖచ్చితమైన దిశా నిర్దేశిత క్షిపణి (యూఎల్పీజీఎం)–వీ3ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలులో ఉన్న నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ లో విజయవంతంగా పరీక్షించింది డీఆర్డీఓకు సహకరించిన భాగస్వాములు, డీపీపీలు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు అభినందనలు. యూఎల్పీజీఎం–వీ3 అభివృద్ధి, ప్రయోగం విజయవంతం కావడం భారత్ ఇప్పుడు కీలకమైన రక్షణ సాంకేతికతలను వినియోగించి ఉత్పత్తి చేయగలదని నిరూపిస్తోంది' అని రాజ్‌నాథ్ ఎక్స్ (ట్విట్టర్) పేర్కొన్నారు. పలు వార్‌హెడ్‌ల కలిగిన యూఎల్పీజీఎం–వీ2ను డీఆర్డీవోకు చెందిన టెర్మినల్ బాలిస్టిక్స్ రిసెర్చ్ ల్యాబొరేటరీ గతంలో అభివృద్ధి చేసింది. వీటిని బెంగళూరులో ఇటీవల నిర్వహించిన ఏరో ఇండియా 2025లో ప్రదర్శించారు. విస్తృత పరిధి కలిగిన ఈ క్షిపణుల్లో ఇమేజింగ్ ఇన్‌ఫ్రారెడ్ (ఐఐఆర్) సీకర్లు, డ్యుయల్–థ్రస్ట్ ప్రొపల్షన్ వ్యవస్థలు వంటి ఆధునిక సాంకేతికతలు ఉన్నాయి. తాజాగా పరీక్షించిన వీ3 వేరియంట్లోనూ ఈ వ్యవస్థలు ఉండే అవకాశం ఉంది. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ తన రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసేలా ప్రణాళికలను రూపొందించింది. అధునాతన ఆయుధాలను క్షిపణులను అభివృద్ధికి భారీ ప్రాజెక్ట్‌లను చేపట్టింది. ఇందులో భాగంగా ఇటీవల లడఖ్‌లో ఆకాశ్ ప్రైమ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆకాశ్ క్షిపణి వ్యవస్థ పాకిస్థాన్ దాడులను సమర్థంగా తిప్పికొట్టిన సంగతి తెలిసిందే. అత్యంత ఖచ్చితత్వంతో దాడులు నిర్వహించే యూఎల్పీజీఎం వ్యవస్థలు అన్ని రకాల వైమానిక వేదికల నుంచి ప్రయోగానికి అనుకూలంగా ఉంటాయి. కదన రంగంలో ఇవి వ్యూహాత్మక మద్దతు ఇస్తాయి. కాగా, ఈ ప్రయోగాలకు కర్నూలులోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ ను డీఆర్డీవో వ్యూహాత్మకంగా ఎంచుకుంది. ఇటీవల ఇక్కడ నుంచే హై ఎనర్జీ లేజర్ ఆధారిత డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ ను కూడా విజయవంతంగా పరీక్షించారు. ఇందులో స్థిరంగా ఉన్న యూఏవీలతో పాటు, స్వార్మ్ డ్రోన్లను నిర్వీర్యం చేసే సామర్థ్యాలు ఉన్నాయి.

## ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి దశ

ఈ కార్యక్రమంలో ఐయామ్ మార్గదర్శి పోస్టర్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

### పిలుపునివ్వడమే కాదు ఆచరించి చూపిస్తున్నా

"కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నాను. ఆ కుటుంబాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపు ఇస్తున్న నేను, చెప్పడమే కాదు ఆచరించి చూపాలని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా.

ఈ కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రణాళిక రూపొందిస్తాను. ఐయామ్ ఏ మార్గదర్శి. సమాజంలో పేద–ధనికుల మధ్య అంతరాలు తగ్గించే ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తే ఇప్పుడు పేదలను ఆదుకునేందుకు పీ4 అమలుకు ప్రణాళికలు చేపట్టాం. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాం. పేదలకు చేయూతనిచ్చే పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది" అని ముఖ్యమంత్రి చెప్పారు.

### నేటి బంగారు కుటుంబాలే.. రేపటి మార్గదర్శులు

"పీ4లో భాగంగా బంగారు కుటుంబాలుగా నమోదైన వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. ఇవాల్టి బంగారు కుటుంబాలు, రేపటి మార్గదర్శులుగా ఎదగాలన్నదే నా ఆలోచన. సాయం పొందిన సాయం చేసేందుకు ముందుకు వస్తారు.

ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి. దీన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే ఈ కార్యక్రమం శాశత్వంగా ఉండిపోతుంది. చాలా మందికి మంచి ఆలోచనలు ఉంటాయి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యాలున్న వారు పేదరికం కారణంగా వెనుకబడిపోతున్నారు. ఇలాంటి వారికి చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. ఎన్నో కార్యక్రమాలు చేసిన నాకు పీ4 కార్యక్రమం మనస్సుకు చాలా దగ్గరగా ఉంది" అని చంద్రబాబు అన్నారు.

### ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్

"బంగారు కుటుంబాలుగా నమోదైన వారి అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుంది, వాళ్లు చేయగలిగే పనులేంటీ..? అనే అంశాలపై ఓ పది పాయింట్లతో కూడిన సర్వే చేపడుతున్నాం. వీరి అభివృద్ధికి ఏం చేస్తున్నామనే విషయాన్ని వివరించేందుకు ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక ప్రణాళికల ద్వారా వారి అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం. బంగారు కుటుంబాల స్థితిగతులపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలి." అని సీఎం అన్నారు.

### ఆగస్టు 15 నుంచి పీ4 ఫేజ్-1

"ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి విడత ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నా దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకు పని చేయాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి క్షేత్ర స్థాయి ఉద్యోగి వరకు కృషి చేయాలి. బంగారు కుటుంబాలను మార్గదర్శులను గుర్తించే విషయంలో కొన్ని జిల్లాలు ఇంకా మెరుగ్గా పని చేయాలి. వచ్చే 15 రోజుల్లో దీని కోసం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో కసరత్తు చేయాలి.
ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి." అని సీఎం సూచించారు. జూమ్ కాన్ఫరెన్సు ద్వారా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. సీఎం స్ఫూర్తితో తాను కూడా ఐదు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ ప్రకటించారు. షాజహాన్ ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టిన ఈ తరహా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు సహకరిస్తామని ప్రజా ప్రతినిధులు సీఎంకు హామీనిచ్చారు.

## నూతన ఎస్సైని కలిసిన నాయకులు

పటాన్‌చెరు,: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన హనుమంతును స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు కావాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతాపరెడ్డి, రాజిరెడ్డి, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# కంటోన్మెంట్లో "హైడ్రా"నజర్
# కూల్చివేతలకు రంగం సిద్ధం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నాలాలు కబ్జాల నివేదిక పూర్తి అయ్యింది.ఈ నేపథ్యంలో నిన్న హైడ్రా కార్యాలయంలో హైడ్రా కమీషనర్ రంగనాథన్, కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ భేటీ అయ్యారు.ఈ కార్యక్రమంలో హైడ్రా యంత్రాంగంతో పాటు బోర్డు ఇంజనీర్లు కూడా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో హైడ్రా కమీషనర్ రంగనాథన్ మాట్లాడుతూ బోర్డు పరిధిలో నాలాలను డ్రోన్ల ద్వారా పూర్తి స్థాయిలో నివేదిక ఉందన్నారు.కంటోన్మెంట్లో గత యాభై ఏళ్లుగా ఉన్న నాలాల పరిస్థితి ప్రస్తుతం ఏ పరిస్థితుల్లో ఉందో ఇరిగేషన్ అధికారుల నుంచి నివేదిక, మొన్నీ మధ్య డ్రోన్ ద్వారా రిపోర్ట్ రెండు నివేదికల ఆధారంగా నాలాల కబ్జా భాగవతం బహిర్గతం చేస్తామని సమావేశంలో చర్చించినట్లు సమాచారం.అదిగాక ఆగస్టు మొదటి వారంలో నాలాలను కబ్జాలనుతొలగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.మరో విషయం ఏమిటంటే సహజసిద్ధంగా పల్లపు ప్రాంతం వైపు వర్షం నీరు వెల్లడం సహజం.అందుకనే గతంలో నాలాల విస్థీర్ణం ఏడు మీటర్లుగా ఉండేటట్లు చర్యలు తీసుకున్నారు.ప్రస్తుతం కొంతమంది కేటుగాళ్లు నాలాలను కబ్జా చేస్తూ ప్రాణం మీదికి తెచ్చుకుంటున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నాలాలపై ఉన్న అక్రమాలను తొలగించేయాలని హైడ్రా యంత్రాంగం సిద్దంగా ఉంది.విశ్వసనీయ సమాచారం మేరకు బోర్డు పరిధిలో వ్యాపార సముదాయాలు నిర్వహించే భవనాల కింద నాలాలు ఉంటే ఉపేక్షించేది లేదంటూ మొదటిగా కమర్షియల్ భవనాలను టార్గెట్ చేస్తూ కూల్చేసే ఆలోచనలో హైడ్రా ఉన్నట్లు సమాచారం.ఈకార్యక్రమంలో బోర్డు ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రాజేశ్వరరావు, హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్,హైడ్రా యంత్రాంగం పాల్గొన్నారు.

## ఘనంగా లాయక్ పాషా జన్మదిన వేడుకలు

- హరితహారం లో మొక్కలు నాటండి - పర్యావరణాన్ని పరిరక్షించండి
- రక్తదానం చేయండి - ప్రాణాలను కాపాడండి
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు : లాయక్ పాషా



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం లాయక్ పాషా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జర్నలిస్టులు,శ్రేయోభిలాషులు పట్టణంలోని బింగి మహేష్ కళ్యాణమండపం వద్ద మొక్కలు నాటారు. జన్మదిన వేడుకలలో భాగంగా భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అంతకుముందు గజమాలలతో లాయక్ పాషాను ఘనంగా సన్మానించారు. అనంతరం వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ సామాజిక బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని సూచించారు. రక్తదానం చేయడం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడం గొప్ప అవకాశం గా, సామాజిక దృక్పథంగా భావించాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాలుష్యాన్ని నివారించాల్సిన సామాజిక బాధ్యతను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు తాహర్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఆయాచితుల జితేందర్ రావు,టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, కార్యదర్శులు కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ రియాజ్,గంగాధర్,ఫహద్ పాషా ముషయిద్,జునైద్, ఇమ్రాన్ లతోపాటు కార్యవర్గం, సభ్యులు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డవారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి

**అవినీతిపరులను మళ్లీ ఉద్యోగంలోకి తీసుకుంటే**

**ఏసీబీ శాఖను అవమానపరిచినట్లే**

**ఎన్ హెచ్ ఆర్ సి. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బూర్ల వంశీ**



పెద్దపల్లి టౌన్(ప్రశ్న న్యూస్) అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కు పట్టుబడ్డవారిని శాశ్వతంగా ఉద్యోగం తొలగించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బూర్ల వంశీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏసీబీ నిర్వహించే దాడులలో లంచాలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిన వారు ఎలా సుద్ధపూసలు అవుతారని, అసలు వారు నిర్దోషులు ఎలా అవుతారని ఆయన అన్నారు. కోర్టులలో నిర్దోషులమని క్లీన్ చీట్ తెచ్చుకొని మళ్లీ వారు ఉద్యోగంలోకి వస్తే ఇంకా వారి ఆగడాలకు హద్దు, అదుపు ఉండదని ఆయన అన్నారు. ఒక రకంగా చెప్పాలంటే అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ను అవమానపరిచినట్లేనని ఆయన అన్నారు. ఏసీబీకి చిక్కిన కూడా కోర్టుల ద్వారా మళ్లీ ఉద్యోగంలోకి రావచ్చుననే అభిప్రాయం ఇప్పటికే ఉందని కాబట్టి పూర్తి ఆధారాలతో పట్టుబడ్డ వారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. లేనట్లయితే ఏసీబీ పట్ల ఎవరికి భయం, భక్తి ఉండవని ఆ శాఖను ఎవరూ పట్టించుకోరని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అవినీతి అక్రమార్కులపై చర్యలు తీసుకునే విషయంలో ఏసీబీకి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని వారు తీసుకునే నిర్ణయాన్ని న్యాయస్థానాలు, ప్రభుత్వాలు గౌరవించాలని ఆయన కోరారు. ఏసీబీకి చిక్కిన అవినీతి అక్రమార్కుల విషయంలో చట్టాలను కఠినతరం చేయాలని, దోషులను శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించి, వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధంగా గౌరవ కోర్టులు, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రతి రెవిన్యూ డివిజన్ కేంద్రాలలో ఎసిబి కోర్టులను ఏర్పాటు చేయాలని, ప్రజాధనం కాపాడడానికి ఏసీబీకి సమాచారం అందించిన వారిని దేశభక్తులుగా పరిగణించాలని, వారికి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కమలాకర్, నాయకులు రాజ్యలక్ష్మి, నంబయ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# "3"టాపిక్స్ పై రైతు కమీషన్తో
# ఏఎంసీ చైర్మన్ ఆనంద్ భేటీ



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ దేవేందర్ "రైతు కమీషన్"చైర్మన్ కోదండ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిశారు.బోయిన్ పల్లి మార్కెట్ లో మౌళిక సమస్యలు "రైతులకు, ఖరీదు దారులకు,కమీషన్ ఏజెంట్లకు తదితరులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని "రైతు కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు కమిటీ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు.గత కొన్నేళ్లుగా బోయిన్ పల్లి మార్కెట్ యార్డులో మంచి నీటి సరఫరా లేక కమీషన్ దార్లు గత ఇరవై సంవత్సరాలుగా పదమూడు కోట్ల రూపాయలు ఖర్చు చేశారని కమిటీ దృష్టికి తీసుకురావడంతో యుద్ధప్రాతిపదికన కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ తో ప్రత్యేక భేటీ,తర్వాత బోర్డు అధికారులు మంచి నీటి సరఫరా లైన్ క్లియర్ కి సుమారు యాభై ఐదు లక్షల వరకు ఖర్చు అవుతున్నట్లు నివేదిక ఇవ్వడంతో మార్కెటింగ్ శాఖ అధికారులు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్కెట్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం కోటి పై చిలుకు ఖర్చు అవుతున్నట్లు తెలిపాము.గతనెలరోజులుగా మంత్రితో పాటు ప్రముఖులను కూడా కలిసినా మా సమస్యలు అడుగు ముందుకు పడట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు చైర్మన్.మరో కీలకమైన విషయం కూడా రైతు కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డితో మాట్లాడారు.మార్కెట్ నీ ఆనుకొని ఉన్న "డిజిక్యూఏ"ఆర్మీ స్థలంలో నుంచి బయటకు రెండో మార్గాన్ని ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ప్రతి సారి ట్రాఫిక్ జామ్ తో వివిధ రాష్ట్రాలకు చెందిన వాహనదారుల సమయం వృధతో పాటు మార్కెట్లో సమస్యలు తలెత్తుతున్నాయి ఆయన వివరించారు.

రైతు కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డి: బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు వైస్ చైర్మన్ దేవేందర్ తోకమీషన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలు త్వరలోనే పరిష్కరించే దిశగా అధికారులతో చర్చించిస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యంగా మార్కెట్ కి అత్యవసరంగా కావాల్సింది మంచి నీటి సరఫరా విషయంలో వీలైనంత త్వరగా సంబంధింత అధికారులతో సమావేశం అయ్యి నిధులు మంజూరు అయ్యే విధంగా చర్చిస్తామన్నారు.మరో విషయం ఏమిటంటే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కి ప్రధాన ముఖద్వారం ఒక్కటై పోవడం వల్ల ఇబ్బందులు తలత్తున్నాయని, ఉదాహరణకు గడిచిన నాలుగు రోజుల క్రితం బోయిన్ పల్లి మార్కెట్ కి వచ్చి నప్పుడు "డబుల్ మార్కెట్"వ్యాపార లావాదేవీలు జరుగుతున్న సమయంలో ప్రత్యక్షంగా వాహనదారుల నరకం దగ్గర నుంచి చూశానన్నారు.ఈ సమస్య తీరాలంటే ఒక్కటే మార్గం.బోయినపల్లి మార్కెట్ ని ఆనుకొని ఉన్న ఆర్మీకి చెందిన"డిజిక్యూఏ" భూమిలో నుంచి మరో ప్రధాన ద్వారం ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ జామ్ సమస్యకు చెక్ పెట్టినంటే,ఈ విషయం పై ఆర్మీ అధికారులతో చర్చించి దారి సుగమం చేస్తానని హామీ ఇచ్చారు కోదండ రెడ్డి.అలాగేవీలైనంత త్వరగా సిఎం, వ్యవసాయ మంత్రిని కలిసి మార్కెట్లో చోటు చేసుకుంటున్న సమస్యలు వివరస్తానన్నారు.రాష్ట్రంలో ఉన్న 162 మార్కెట్ కమిటీల్లో నామినేటెడ్ సభ్యులుగా కొనసాగుతున్న వారికి గౌరవ వేతనం లేకపోవడం పై కూడా మార్కెటింగ్ శాఖ అధికారులతో మాట్లాడుతానన్నారు.

## ఢిల్లీ తాల్కటోర స్టేడియంలో కాంగ్రెస్ ఓబీసీ నేతల భారీ సమావేశం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొనడం విశేషం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ఢిల్లీ తాల్కటోర స్టేడియంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతల భారీ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నుంచి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, బీసీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కూడా బీసీ నేతలతో కలిసి హాజరవడం విశేషంగా నిలిచింది. బీసీల హక్కుల సాధన,రాజకీయ ప్రాధాన్యత పెంపు,పార్టీలో బీసీల పాత్రపై చర్చలు జరిగినట్లు సమాచారం.

## మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ గా కుడుదుల వెంకన్న



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుడుదుల వెంకన్నను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు శుక్రవారం జారీ చేసింది. మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కుడుదుల వెంకన్న మాజీ ఎంపీటీసీగా, మంత్రి శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు విజయంలో కుడుదల వెంకన్న కీలక పాత్ర పోషించారు. మండల కాంగ్రెస్ లో సంబరాలు చేసుకుంటున్నారు.వైస్ చైర్మన్ గా ముసుకుల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్లుగా మంథని సదానందం, కన్నబోయిన ఓదెలు, ఎండి అంకుస్, రేగళ్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, గడ్డం పోచయ్య, అజ్మీర చందు నాయక్, పన్నాల ఓదెలు, దూలం సులోచన, లింగంపల్లి నర్సింగరావు, రావికంటి వెంకటేష్, ఎల్లంకి శంకర్ లింగం లు నియామకమైనట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కుడుదుల వెంకన్న నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

## మేడ్చల్ లో కేటీఆర్ కు ఘన స్వాగతం



మేడ్చల్( ప్రశ్న న్యూస్) హైదరాబాదు నుండి కామారెడ్డికి వెళుతున్న బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఓ ఆర్ ఆర్ జంక్షన్ వద్ద గుండ్ల పోచంపల్లి, మేడ్చల్ బి ఆర్ ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఓ ఆర్ ఆర్ జంక్షన్ వద్దకు గుండ్ల పోచంపల్లి, మేడ్చల్ కు చెందిన బి ఆర్ ఎస్ నేతలు పెద్ద ఎత్తున చేరుకొని కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడంతో పాటు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేడ్చల్ లో రాజకీయ పరిస్థితులను కేటీఆర్ పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నేత మద్దుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు భాగ్యరెడ్డి, మేడ్చల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, అమరం హేమంత్ రెడ్డి, బేరి బాలరాజు అక్కిడి నవీన్ రెడ్డి మాజీ ఎంపీపీ జగన్ రెడ్డి, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## అరుదైన ఘనత సాధించిన మంథని వాసి



మంథని( ప్రశ్న న్యూస్)మంథని పట్టణానికి చెందిన నరెడ్ల కృష్ణ చైతన్య అరుదైన ఘనత సాధించారు. యూనివర్సిటీ ఆఫ్ పీపుల్, కాలిఫోర్నియాలోని పసాదేనాలోని విశ్వవిద్యాలయం నుండి అడ్వాన్స్ టీచింగ్ అండ్ లెర్నింగ్ లో మాస్టర్ పూర్తి చేయడానికి ఇంటర్నేషనల్ బాకలారియేట్ నుండి స్కాలర్షిప్ పొందిన రెండు తెలుగు రాష్ట్రాలలోని మొట్టమొదటి వ్యక్తిగా ఆమె గుర్తింపు పొందారు. మొత్తం భారతదేశం నుండి 2025 సంవత్సరానికి కేవలం ఇద్దరు మాత్రమే స్కాలర్షిప్ అందుకున్నారు. స్కాలర్షిప్ అందుకోవడం తనకు గర్వకారణంగా ఉందని ఆమె వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర విద్యకు తన వంతు కృషి చేస్తానని ఆమె వివరించారు. స్కాలర్షిప్ సాధించిన నరేడ్ల కృష్ణ చైతన్యను పట్టణవాసులు, విద్యా ప్రముఖులు అభినందించారు.

## మేడ్చల్ డిపోలో ప్రగతి చక్రం పురస్కారాలు



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ బస్సు డిపోలో ప్రగతి చక్రం పురస్కారాలను అట్టహాసంగా నిర్వహించారు. జూన్ నెలలో అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లకు, అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు, బ్రేక్ డౌన్ లేకుండా బస్సులను మెయింటనేన్స్ చేసిన మెకానిక్, శ్రామికలను డిపో మేనేజర్ ఎ.సుధాకర్ శాలువా, ప్రసంశా పత్రాలతో సన్మానించారు..ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిపో మేనేజర్ ఎ సుధాకర్ అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు అసిస్టెంట్ ఇంజనీరు, వి.స్నేహలత డి.యం. ఆఫీస్ సూపరింటెడెంట్ పి.ఎస్.ఎన్ రావు,వెల్ఫేర్ బోర్డు మెంబెర్స్ కిషన్, భూంరెడ్డి డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుతారిగూడలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుతారిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోశారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు నర్సం నాగమణి, హరిబాబుకు మంజూరైన ఇద్దరమ్మా ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గు పోశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ సాయిపేట శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఎన్నికల హామీలో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇదేవిధంగా సుతారిగూడలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శనని అందించారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కమలాకర్,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్ ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ చింతల భాస్కర్, మాజీ వార్డు సభ్యుడు చింతల ఆనంద్ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు చింతల లావణ్య హరిబాబుహౌసింగ్ విభాగం ఏఈ కమలాకర్ వార్డు ఆఫీసర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వెస్టేజ్ దుకాణంపై అధికారుల అకస్మిక తనిఖీ

- లైసెన్స్ లేని ఎరువుల విక్రయం - కేసు నమోదు
- జిల్లా వ్యవసాయ అధికారి : అఫ్జల్ బేగం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని వెస్టేజ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ దుకాణ సముదాయంలో శుక్రవారం వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో ఎరువుల లైసెన్స్ లేకుండా వివిధ రకాల ఎరువులను విక్రయిస్తున్నట్లు గుర్తించి,వాటిని జప్తు చేశారు.లైసెన్స్ లేకుండా ఎరువులను విక్రయించడమే కాకుండా, సంబంధిత అనుమతులు లేకుండా కార్యకలాపాలు సాగిస్తున్నందున, వేస్టేజ్ సంస్థపై ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు (ఎఫ్ సి ఓ) 1985, నిత్యావసర సరుకుల చట్టం, 1955 కింద కేసు నమోదు చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం వెల్లడించారు. ఈ తనిఖీలు వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో జరిగింది. రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.ఈ తనిఖీలో సహాయ వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న కార్మికులు

- పోయిన పర్సు తిరిగి అప్పగింత



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** చందుర్తి మండలం,బండపల్లి గ్రామానికి చెందిన తుపాకుల లక్ష్మి అనే మహిళ తిప్పాపూర్ బస్టాండ్‌లో పర్సు పోగొట్టుకున్న సంఘటన సంతోషదాయకంగా ముగిసింది. శుక్రవారం జరిగిన ఈ సంఘటనలో, బస్టాండ్‌లో పని చేస్తున్న కార్మికులకు పర్సు దొరకగా,వారు చొరవ చూపి పర్సును కంట్రోలర్ కు అప్పగించారు.అదే సమయంలో పర్సులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా బాధితురాలి కూతురు రూపను గుర్తించి,అధికారులు ఆమెకు పర్సును సురక్షితంగా అప్పగించి,కార్మికులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు.పర్సులో ఆధార్ కార్డు,టెలిఫోన్ బుక్, రూ.500 నగదు ఉన్నట్లు సమాచారం.ఈ సందర్భంగా సదరు మహిళ కార్మికులకు, ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీఆర్ఓ శ్రీనివాస్ యాదవ్,రెడ్డి సెక్యూరిటీ గార్డులు రవి, భూమా,శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

మేడ్చల్ బస్ డిపో అధికారులకు ఎస్ఎఫ్ఐ వినతి




మేడ్చల్( ప్రశ్న న్యూస్) గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కు బస్ సౌకర్యం కల్పించాలని మేడ్చల్ బస్ డిపో సిఐ రామారావుకు ఎస్ఎఫ్ఐ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శ కార్తీక్ మాట్లాడుతూ మేడ్చల్ టౌన్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటీఐ, ఇంటర్ కళాశాలలకు వెళ్లేందుకు సరైన బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు రవాణా సమస్యల కారణంగా విద్యార్థులు తరచూ తరగతులు మిస్ అవుతుండటం వల్ల వారి అకడమిక్ ప్రగతిపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన పేర్కొన్నారు., గ్రిమాపూర్, రాయలాపూర్, నాగులూరు వంటి గ్రామాల నుండి పాలిటెక్నిక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేదని, విద్యార్థులు ఆటోలపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు

. దీనివల్ల విద్యార్థులపై ఆర్థికంగా భారం పడుతుందని. దీనితోపాటు, మేడ్చల్ పరిసర గ్రామాల నుండి వచ్చే బస్సులు లేటుగా రావడం వల్ల విద్యార్థులు కాలేజీకి ఆలస్యంగా వెళ్లాల్సి వస్తుందని, సాయంత్రం తిరిగి వెళ్లే బస్సులు ముందుగానే వెళ్లిపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.గ్రిమాపూర్, రాయలాపూర్, నాగులూరు రూట్లలో ఆగిపోయిన బస్సుల సేవలను మళ్లీ ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బు, మండల కార్యదర్శి కిరణ్, మేడ్చల్ ప్రాంత విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసు వివరాలను మీడియాకు వివరించిన సీఐ వెంకట్ రాజా గౌడ్

మెదక్, : నిర్లక్ష్యంగా లారీ నడిపి ఒక వ్యక్తిని చంపిన కేసులో రాజస్థాన్ కు చెందిన లారీ డ్రైవర్, క్లీనర్ ను అరెస్టు చేసినట్టు రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్ తెలిపారు. గురువారం కేసు వివరాలను మీడియాకు వివరించారు. నార్సింగి మండలం వల్లూరు శివారులో సాయంత్రం రాజస్థాన్ కు చెందిన డ్రైవర్ మోహిన్, క్లీనర్ ఖాసీం లారీతో ఢీకొట్టి కాల్వల సత్తిరెడ్డిని చంపారని పేర్కొన్నారు.

## ఎంఆర్ఓ కు ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం

నారాయణఖేడ్, : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల తహసీల్దార్ కు ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ వారు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఏషప్ప, యుటీఎఫ్ మండల అధ్యక్షులు జ్యోతిర్లింగం, ఈటీఎస్ యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రాములు, టీపీటీఎఫ్ విజయ్ కుమార్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు మచందర్, అశోక్, వెంకటేశం, రవీందర్, రామకృష్ణారెడ్డి, మల్లికార్జున్, విట్టల్, రాజు, తదితర ఉపాధ్యాయులందరు పాల్గొన్నారు.

## యువకుడి సూసైడ్

బోథ్, : బజరత్నూర్ మండలంలోని దేగామ గ్రామానికి చెందిన యువకుడు తీగల నిఖిల్ (21) ఆదివారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయం తెలిసిన స్థానికులు అతన్ని రిమ్స్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## పేదల మేలుకోసమే ప్రభుత్వ పథకాలు

ఆదిలాబాద్,: జన్నారం జ్యోతి గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జు, కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, గౌడ కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ఏఎంసీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి



ఖానాపూర్,: ప్రజల మేలుకోసమే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ ఆవరణలో పట్టణ ప్రజల కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వారు స్పష్టం చేశారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## రైతులకు మంచి సేవలు అందించేందుకు కృషి

ముథోల్, : రైతులకు మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని జన్నారం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం జన్నారంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై పాలకవర్గ సభ్యులు చర్చించారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పసివుల్లా, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం సముదాయం పరిశీలించిన మున్సిపల్ డీఈ

నిర్మల్, : కురుస్తున్న వర్షాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకున్నందుకు నిర్మల్ మున్సిపల్ డీఈ హరి భువన్ ఎల్లపల్లి డబుల్ బెడ్ రూం సముదాయాన్ని శుక్రవారం సందర్శించారు. కుండపోత వర్షాల కారణంగా డబుల్ బెడ్ రూం సముదాయ పరిసరాలు దుర్గంధ భరితంగా మారుతున్నాయి. పారిశుద్ధ్యం క్లోరినేషన్, ఫాగింగ్ లు చేపడతామన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఇందులో మాజీ కౌన్సిలర్లు మొహమ్మద్ ముజాహిద్ అలీ, రఫీ ఖురేషి, సయ్యద్ మజహర్ లు ఉన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



పెద్దపల్లి, : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కోరారు. పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో ఇంటి యజమానులకు అవగాహన నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

## నేటి నుంచి కొండగట్టులో శ్రావణ సప్తహా ఉత్సవాలు

కరీంనగర్, : కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి శ్రావణ సప్తహా ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఈఓ శ్రీకాంత్ రావు తెలిపారు. ఏడు రోజులపాటు నిర్వహించే వేడుకల్లో స్వామి వారికి ఫల పంచామృత అభిషేకం, సహస్ర కుంకుమార్చన, పట్టు వస్త్రాలంకరణ, అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి, అమ్మవారికి అభిషేకాలు, సహస్ర నామార్చన, తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు, వేద పండితులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## అర్ధరాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం

జగిత్యాల, : శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోకు వినతి

రామగుండం, : విద్యారంగం మరియు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోకు డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ ప్రతినిధులు వినతి పత్రం ఇచ్చినట్టు శుక్రవారం తెలిపారు. మండల అధ్యక్షులు ఉమామహేశ్వర, ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సుదర్శన్ రెడ్డి, కమిటీ సభ్యులు స్నేహలత, కళావతి, చంద్రశేఖర్, శ్యామల, శారద, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ సొసైటీలో యూరియా కష్టాలు

సత్తుపల్లి, : తల్లాడ సొసైటీలో యూరియా కోసం రైతులకు కష్టాలు తప్పడం లేదు. శుక్రవారం సొసైటీ వద్ద యూరియా లారీని రైతులు అడ్డుకొని ధర్నా చేపట్టారు. తమ సొసైటీకి కేటాయించిన యూరియా బస్తాలను మరో సొసైటీకి మళ్లించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లాడ సొసైటీలోని రైతులకు సకాలంలో యూరియా అందించాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు యూరియా కొరత పెరుగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం, : మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందనే సూచనల నేపథ్యాన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీసు కమిషనర్ సునీల్ దత్ వేర్వేరు ప్రకటనల్లో సూచించారు. ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో చెరువులు, కుంటల వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తూ ప్రజలకు అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించినట్లు సీపీ తెలిపారు. జలపాతాల వద్ద సెల్ఫీల కోసం పోయి ఆపదలో చిక్కుకోవద్దని వారు సూచించారు.

## అధికారులు పట్టదా నా గోడు...

పాలేరు, : వరద నీటి నుంచి చెరుకు పంటను కాపాడాలని అమ్మగూడెం రైతు అడపాల రమేష్ బాబు వేడుకుంటున్నారు. పై నుంచి వచ్చే వరద ప్రభావం చెరుకు పంటపై పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కింద రైతులు ర్యాంపు ఏర్పాటు చేయటం వల్ల నీరు మొత్తం చెరుకు తోటలో నిలిచిందని అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పట్టించుకోకపోతే కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్ష చేస్తానని చెప్పారు.

## మధిర ట్యాంక్ బండ్ అభివృద్ధికి రూ. 6.02 కోట్లు

మధిర, : మధిరలోని పెద్ద చెరువును ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం రూ. 6.02 కోట్ల నిధులను మంజూరు చేసింది. ట్యాంక్ బండ్ వద్ద పర్యాటకులకు సదుపాయాల కల్పనలో భాగంగా కాటేజీలు, రెస్టారెంట్, విశ్రాంతి గదులు నిర్మించనుండగా, పిల్లలకు ఆటపరికరాలు ఏర్పాటు చేయనున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఈ నిధులు మంజూరు కాగా, పనులు పూర్తయితే ట్యాంక్ బండ్ ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారనుంది.

## ఉపకార వేతనాలకు దరఖాస్తులు

వైరా, : మైనార్టీ విద్యార్థులు 2025-26 ఏడాదికి గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఈపాస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి బి. పురంధర్ సూచించారు. దరఖాస్తుకు సెప్టెంబర్ 30వరకు గడువు ఉందని తెలిపారు. అలాగే, 2023-24, 2024-25 సంవత్సరాలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులను కళాశాల యాజమాన్యాలు ఈనెల 31లోగా అందజేయాలని ఆయన ఆదేశించారు.

## చైన్ స్నాచర్ అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు

వర్ధన్నపేట, : ఈ నెల 7వ తేదీన పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామ శివారులో డ్రాగన్ ఫ్రూట్స్ అమ్ముతున్న మహిళ మెడలో నుంచి ఇద్దరు వ్యక్తులు టూవీలర్ మీద వచ్చి పుస్తెలతాడు అపహరించారు. కేసు నమోదు చేసిన పర్వతగిరి ఎస్సై ప్రవీణ్, సీఐ బి రాజగోపాల్ విచారణ జరిపి, నిన్న ఇద్దరిలో ఒక నిందితుడు నెల్లికుదురు మండలం ఔసలితండాకు చెందిన మౌర్య నరేష్ ను సమాచారం మేరకు అదుపులోకి తీసుకొని విచారించగా జల్సాలకు అలవాటు పడి చైన్ స్నాచింగ్ చేశానని నేరాన్ని ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించాలి: కుమారస్వామి



మహబూబాబాద్, : గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించాలని చైల్డ్ లైన్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కుమారస్వామి శుక్రవారం అన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను వదిలిపెట్టి ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్వేచ్ఛాయుతమైన వాతావరణం కల్పించాలన్నారు.

## పెరుగుతున్న పాకాల నీటి మట్టం

నర్సంపేట, : గత నాలుగు రోజుల నుండి ఎండతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ, గంగారం మండలాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వస్తున్న వర్షపు నీటితో వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పాకాల సరస్సులో క్రమక్రమంగా నీటి మట్టం పెరుగుతుంది. శుక్రవారం నాటికి 23. 5 అడుగులకు చేరుకుంది. ఇలాగే మరో రెండు భారీ వర్షాలు కురిస్తే అతి త్వరలో పాకాల సరస్సు మత్తడి పరువాలు తొక్కే అవకాశం ఉందని అధికారులు అన్నారు.

## బొగత జలపాతం వద్ద తగ్గని వరద ఉధృతి

ములుగు, : ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి లోని బొగత జలపాతం కు శుక్రవారం ఉదయం వరకు వరద తాకిడి అలాగే ఉంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో జలపాతం ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుంది. అటవీశాఖ ఉన్నతాధికారులు ఈనెల 26 వరకు జలపాతం సందర్శన నిలిపివేసిన విషయం తెలిసిందే. వరద ఇలాగే కొనసాగితే మరికొన్ని రోజులు సందర్శన నిలిపివేయనున్నట్లు అటవీశాఖ అధికారులు వెల్లడించారు.

## భూ నిర్వాసితులపై నమోదైన కేసు కొట్టివేత



సిద్దిపేట, : భూ నిర్వాసితులపై నమోదైన కేసును సిద్దిపేట జిల్లా కోర్టు కొట్టివేసిందని నిర్వాసితులు తెలిపారు. 2022లో అప్పటి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట గౌరవెల్లి భూ నిర్వాసితులు ఆందోళన చేయగా 17మందిపై కేసు నమోదైంది. అందులో నలుగురు నిర్వాసితులైన తదితరులు 42 రోజులు జైలులో ఉండి కండీషన్ బెయిల్ పై వచ్చారు. సరైన సాక్ష్యాలు లేని కారణంగా భూ నిర్వాసితులపై నమోదైన కేసును కొట్టివేసినట్లు ఈ సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అంటే మోసం..

- స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు
- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే : సుంకె రవిశంకర్



**చొప్పదండి,(ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే ప్రజల నిరాశను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లోకి కూడా అభ్యర్థులను వెతుక్కుంటూ అల్లాడుతోందని బీఆర్ఎస్ నేత,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు.

చొప్పదండి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఎన్నికలు ఏవైనా.. ప్రజలు గులాబీ జెండాకే ఓటేస్తారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మిగిలింది విశ్వాసం కాదు ు ద్వేషం మాత్రమే" అంటూ ధ్వజమెత్తారు.

### అబద్దాల పాలన - ప్రజల్లో మండిపాటు

కార్యక్రమంలో పాల్గొన్న రవిశంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ హామీలు 'ఒకటి చెప్పి, మరొకటి చేయడం' అనే తీరుని మరోసారి రుజువు చేశాయని వ్యాఖ్యానించారు. "కరెంట్ కోతలు, రైతు భరోసా, మహిళలకు రూ.2,500 ఇచ్చే హామీ %-% ఏది అమలు కాలేదు. ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది" అని విమర్శించారు.

### బీఆర్ఎస్ యే తెలంగాణకు గ్యారంటీ

"కష్టపడే కార్యకర్తను ఎప్పుడూ వెనకేసి పెట్టని పార్టీ బీఆర్ఎస్. కేసీఆర్ హయంలో గ్రామాల్లో అభివృద్ధి ఊపందుకుంది. ఇప్పుడు ఏ పథకం ముందుకు సాగడం లేదు. కాంగ్రెస్ పాలన ప్రజా వ్యతిరేక ధోరణి", అని మండిపడ్డారు.

### సామూహిక ప్రచారం - సోషల్ మీడియా పాత్ర కీలకం

ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంగా పనిచేయాలని, వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను వివరించే విధంగా సన్నాహాలు చేయాలని సూచించారు. "సోషల్ మీడియా ద్వారా కళ్లెదుట నిజాలు చూపాలి. కాంగ్రెస్ ఎలాంటి మోసం చేసిందో, బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎలా సంతోషంగా ఉండేవారో స్పష్టంగా తెలియజేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

### మిషన్ 100 శాతం విజయం - చొప్పదండిలో గులాబీ పతాకం

చివరిగా మాట్లాడుతూ, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకాలను పాటిస్తూ, చొప్పదండిలో మెజారిటీ స్థానాలను గెలుచుకునేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. "పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది. మన లక్ష్యం ఒక్కటే ు ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కే పట్టం కడతారు" అని సుంకె రవిశంకర్ ధైర్యం నూరిపోశారు.

# శ్రావణమాసానికి ఘన స్వాగతం... ! వేములవాడలో భక్తుల రద్దీ...!!

- తొలిరోజే సుమారుగా 20 వేల మంది భక్తుల తాకిడి
- శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు
- ఆలయ ఈఓ: రాధాభాయి



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి8 ఆలయంలో ఘనంగా శ్రావణమాసం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రావణమాసం మొదటి రోజు సందర్భంగా వేములవాడలోని శ్రీ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే వేలాదిగా భక్తులు దర్శనార్థం తరలివచ్చారు. ఆలయ ఈఓ రాధాభాయి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఒక్కరోజే దాదాపు 20,000 మంది భక్తులు ఆలయానికి హాజరైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా ఉదయం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి చతుష్షష్టి ఉపచార పూజలు, సాయంత్రం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి షోడశోపచార పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ మాసం తొలిరోజు కావడంతో భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి దర్శనం పొందారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేశారు.విశేష పూజలు,శ్రావణ శుక్రవారాలు నేపథ్యంలో భక్తుల తాకిడి మరింతగా పెరిగే అవకాశమున్నందున, భద్రతా ఏర్పాట్లను కూడా పటిష్టం చేసినట్లు అధికారులు తెలిపారు.

# బివిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా మోదుంపల్లి గంగయ్య నియామకం



**కరీంనగర్,(ప్రశ్న న్యూస్)** బహుజన విద్యార్థి సంఘం (బివిఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మోదుంపల్లి గంగయ్య నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగామ సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు.కరీంనగర్ జిల్లా, చొప్పదండి మండలం,ఆర్నకొండ గ్రామానికి చెందిన గంగయ్య గత కొంతకాలంగా విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ బహుజన హక్కుల కోసం పోరాడుతున్నారు. ఆయనను ఈ పదవికి ఎంపిక చేయడంపై సంఘంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ%-% "మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను నమ్ముకుంటూ, విద్యార్థి లోకానికి ఆ మార్గదర్శకత్వాన్ని అందించేందుకు ఈ బాధ్యతను స్వీకరిస్తున్నాను" అని తెలిపారు. బహుజనుల శ్రేయస్సు, విద్యా ప్రగతి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎల్.డి సత్తా చాటుదాం

- విలువలు గల రాజకీయాల కోసం యువతకు ప్రాధాన్యత
- ప్రజల్లో చైతన్యం కోసం పాదయాత్ర చేపడుతాం
- విలేకరుల సమావేశంలో టిఆర్ఎల్.డి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడటంలో యువత ముందుండాలని అన్ని వర్గాల ప్రజలకు సముచితమైన న్యాయం కల్పించాలనే ఆలోచనతో యువతను ప్రోత్సహిస్తూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ సత్తా చాటేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని అందుకుగాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా త్వరలో పాదయాత్ర చేపడతామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. శుక్రవారం భద్రాద్రి జిల్లా కేంద్రంలోని ఉర్దూ ఘర్ లో ఏర్పాటు చేసిన ఆ పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలు అధికారంలో ఉండి అభివృద్ధిని ఆగమాగం చేశారని యువతకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ జరగబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో టిఆర్ఎల్.డి పోటీ చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యువత ప్రముఖ పాత్ర పోషించాలని అందుకుగాను ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు పాదయాత్ర ప్రజల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకొని వాటిపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో టిఆర్ఎల్.డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జాబు మేళాలను నిర్వహించి అర్హత గల నిరుద్యోగులను ఉద్యోగాలు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. యువత రాజకీయాల్లోకి ఎదిగేందుకు ప్రత్యేక శిక్షణను కూడా ఇస్తున్నామని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో టి ఆర్ ఎల్ డి విజయం కోసం శక్తి వంచన లేకుండా యువత శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్, బీసీ సంఘం జిల్లా నాయకులు అంకినీడు ప్రసాద్, టిఆర్ఎల్.డి జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బల్దియాలో ఎసిబి కి చిక్కిన అవినీతి తిమింగలం

- రెండు లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారి
- రాజేంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్
- జిహెచ్ఎంసి లో లంచాలకు ఎగబడ్డ డిప్యూటీ కమిషనర్లు



**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** బల్దియాలో ఓ అవినీతి తిమింగలం ఎసిబి గాలానికి చిక్కింది. గత కొన్ని రోజుల ముందే సికింద్రాబాద్ జోనల్ టౌన్ ప్లానింగ్, కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ సెక్షన్ లలోని ఉద్యోగులు ఎసిబికి చిక్కగా ఇపుడు ఏకంగా ఓ సర్కిల్ పెద్ద చేపనే వలేసి పట్టారు. జిహెచ్ఎంసిలో డిప్యూటీ కమిషనర్లు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ ఎసిబి వలలో చిక్కారు. సాయంత్రం రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.సర్కిల్ పరిధిలోని ఒక హోటల్‌లో ఇటీవల మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. కిచెన్‌లో అపరిశుభ్రతతో పాటు నాణ్యత లేని ఆహారాన్ని అందిస్తున్నరన్న ఆరోపణలపై దాడులు చేసి కేసులు కూడా నమోదు చేశారు. హోటల్ యజమాన్యం సీజ్ చేయకుండా వుండేందుకు రాజేంద్రనగర్ సర్కిల్ డిసి కె.రవికుమార్ తో మంతనాలు జరిపారు. సీజ్ చేయకుండా వుండటానికి రవికుమార్ 5లక్షలు డిమాండ్ చేశారు.దీంతో బాధితుడు ఏసీబీ హైదరాబాద్ రేంజ్ డిసిపి శ్రీనివాస్ రెడ్డిని ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు హోటల్ యజమాన్యం శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలోని డిప్యూటీ కమిషనర్ చాంబర్ లో రవికుమార్ కు రూ.2లక్షలు లంచం అందజేశారు. ఏసీబీ అధికారులు దాడి చేసి, కె.రవికుమార్ ను రెడ్‌హ్యాండెడ్‌గా లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.అతడిపై కేసు నమోదు చేసి జ్యూడిషియల్ కస్టడీకి పంపించారు.అయితే డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారి ఎసిబి కి చిక్కటం జిహెచ్ఎంసి లో హాట్ టాపిక్ గా మారింది. ఇక తెలంగాణ లో ప్రభుత్వ ఉద్యోగులు భారీగా లంచాలకు అలవాటు పడి ఉద్యోగ ధర్మాన్ని పక్కన పెట్టారని డబ్బే ప్రధానంగా డ్యూటీ చేయడం లంచాలు తీసుకోవడం గా మార్చేసుకున్నారు. జిహెచ్ఎంసిలో విధులు నిర్వహించే డిప్యూటీ కమిషనర్లు బాధ్యతారాహిత్యం నిర్లక్ష్యంప్రతిస్తూ అక్రమంగా లక్షల్లో వసూలు చేస్తున్నారు. చాలామంది డిప్యూటీ కమిషనర్లు ఏసీబీకి చిక్కకుండా కోట్ల కు పడగలెత్తారని వారిపై కూడా ఫిర్యాదులు అందిన వెంటనే దాడులు చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.

# వేములవాడ అర్బన్,రూరల్ మండలాల ఎంఈఓ లకు ఘన సన్మానం

- గత ఎంఈఓ బన్నాజీకి హృదయపూర్వక వీడ్కోలు



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం అనంతరం మండల విద్యాధికారిగా విశేష సేవలందించిన బన్నాజీకి విద్యా సిబ్బంది ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయనకు సన్మానం కూడా చేశారు. ఇటీవల అర్బన్ మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన బాణాల సదానందంకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అదే కార్యక్రమంలో రూరల్ ఎంఈఓ లోకిని కిషన్‌కి సైతం సన్మానం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు రాజారత్నం, శ్రీకాంత్ రావు, సదానందం, ఉపాధ్యాయులు పులి రాంగోపాల్ గౌడ్, వికృతి లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలతో. ప్రతి మనిషికి ప్రాణవాయువు కావాలంటే మొక్కలు నాటాలి.



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యకర్తలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి అమ్మ పేరుతో మొక్క అనే కార్యక్రమాన్ని బోయినపేటలోని బలవీర హనుమంతుని గుడి ఆవరణలో చేపట్టడం జరిగింది. పర్యావరణాన్ని రక్షించాలని సదుద్దేశంతో సకాలంలో వర్షాలు కురవాలని స్వచ్ఛమైన ప్రాణవాయువు ప్రాణకోటికి జీవనాధారం కాబట్టి ప్రతి ఒక్క మనిషి అమ్మ పేరుతో ఒక మొక్క నాటితే ఈ దేశం సస్యశ్యామలం అవుతుందని భావించి ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నిర్వహించాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ గారు పిలుపునివ్వడం జరిగింది . మరి ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ కార్యకర్త సోదరులు మంతని పట్టణంలోని బలవీరహనుమంతుని గుడిలో గ్రామ ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరం అమ్మ పేరుతో ఒక్కో మొక్క నాటడం జరిగింది ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ , పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి లక్ష్మణ్ , పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, బిజెపి నాయకులు పిడుగు సురేష్, కొంతం సమయ్య, గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని తదితరులు విజయవంతం చేశారు.

# కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన వీర్లపల్లి భాగ్య రెడ్డి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నుంచి కామారెడ్డికి వెళుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుకు శుక్రవారం మేడ్చల్ ఓటర్ రింగ్ రోడ్డు వద్ద మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీర్లపల్లి భాగ్యరెడ్డి తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కేటీఆర్ వెళ్తున్న మార్గమధ్యమైన ఓఆర్ఆర్ వద్ద మేడ్చల్, గుండ్లపోచంపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నేతలు భారీ ఎత్తున చేరుకొని గురువారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయనకు వీర్లపల్లి భాగ్యరెడ్డి తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేటీఆర్ వీర్లపల్లి భాగ్యరెడ్డి తో పాటు పలువురు స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులను, కార్యకర్తలను మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నేత మద్దుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, అమరం హేమంత్ రెడ్డి, బేరి బాలరాజు, అకిటీ నవీన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మజగన్ రెడ్డి, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- పారిశుద్య కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆసుపత్రులు పరిశుభ్రంగా ఉండేలా చూడండి
- ఆసుపత్రుల్లో, రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి





రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్ )పురపాలక పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో గురువారం జిల్లా పాలనాధికారి నారాయణరెడ్డి అధికారులతో కలిసి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.వర్షాకాలం ఉన్నందున ఆసుపత్రులు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు రోగులకు సరిపడి మందులను అందుబాటులో ఉంచుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం శంషాబాద్ లోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని ఆయన అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి సరిపడా వైద్య సిబ్బంది ఉన్నారా? లేదా ? అని అక్కడి మెడికల్ ఆఫీసర్ ను అడిగారు. సిబ్బంది అవసరమైతే తనకు తెలియజేయాలన్నారు. హాజరు పట్టిక ప్రకారం వైద్యాధికారి, సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని పరిశీలించారు. సి.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రికి రోజు ఎంతమంది అవుట్ పేషంట్, ఇన్ పేషెంట్లు వస్తుంటారని డాక్టర్ ను ప్రశ్నించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండ వారం రోజుల్లో చర్యలు తీసుకొని శుభ్రంగా ఉంచాలని తెలిపారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్లో డయాలసిస్ పేషంట్లకు అవసరమైన నీరు అందించుటకు ఇబ్బందిగా ఉందని కలెక్టర్ దృష్టికి మెడికల్ ఆఫీసర్ తీసుకొని వచ్చారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ వారం రోజుల్లో నీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వైద్యం, విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టినందున ప్రభుత్వ అంచనాలకు తగిన విధంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ సీ వైద్యాధికారి దుర్గలత, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# ఇలాంటి వాళ్లని జైల్లో పెట్టాలి: జాన్వికపూర్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కి కోపమొచ్చింది. ఇలాంటి పని చేయడానికి బుద్ధుందా అంటూ విరుచుకుపడింది. ఇంతకీ ఈ అమ్మడి కోపానికి కారణమేంటో తెలుసా..? మహారాష్ట్రలో ఓ రిసెప్షనిస్ట్ పై జరిగిన దాడి ఘటన. మహారాష్ట్రలోని కళ్యాణ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆసుపత్రిలో రిసెప్షనిష్టు పై జరిగిన దాడి సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. 25 ఏళ్ల రిసెప్షనిస్ట్ సోనాలి పై గోకుల్ ఝు అనే వ్యక్తి దారుణంగా దాడి చేశారు. అపాయింట్ మెంట్ లేకుండా డాక్టర్ ఛాంబర్ లోకి వెళ్ళడానికి అనుమతించకపోవడంతో కోపానికి గురైన గోకుల్ ఝా ఆ రిసెప్షన్ పై చేయి చేసుకున్నాడు. జుట్టు పట్టుకొని లాగి నేలకేసి కొట్టడం స్పష్టంగా సీసీ టీవీలో కనిపించింది .

అక్కడే ఉన్న కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించినా అతను ఆగలేదు. ఈ దాడిలో రిసెప్షనిస్టుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అతనిపై పోలీస్ కేసు నమోదయింది. దీనిపై పలువురు స్టార్ సెలబ్రెటీస్ కూడా రియాక్ట్ అవుతున్నారు. అలాగే జాన్వి కపూర్ కూడా రియాక్ట్ అయింది . దీనికి సంబంధించిన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. "ఇలాంటి వాళ్ళని కచ్చితంగా జైల్లో పెట్టాలి ..అసలు ఇలాంటి ప్రవర్తనను ఎలా సమర్థిస్తారు ..?? అసలు అతడికి బుద్ధుందా..?? ఒక వ్యక్తిపై చేయి చేసుకోవడానికి ఎంత ధైర్యం..? మానవత్వం లేకుండా పోయింది. ఇది చాలా చాలా హేయమైన చర్య . ఇలాంటి వాడిని ఊరికే వదలకూడదు. జైల్లో పెట్టాలి . కచ్చితంగా వాడికి శిక్ష పడాలి . అంతకంత అనుభవిస్తాడు " అనే రేంజ్ లోనే ఘాటుగా శాపనార్థాలు పెట్టింది. ఆ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. దీనిపట్ల చాలామంది జాన్విని పొగిడేస్తున్నారు. "చాలామంది హీరోయిన్స్ ఇలాంటి చిన్న చిన్న ఇష్యూస్ పై పెద్దగా స్పందించరు..మీరు చాలా నిజాయితీగా స్పందించారు అని రియల్లీ యువర్ గ్రేట్ మేడం ..మీ తల్లి పోలికలు మీకు చాలా వచ్చాయి "అంటూ శ్రీదేవి గతంలో చేసిన మంచి పనులను గుర్తు చేసుకుంటున్నారు.

# 'కూలీ' కి 'విక్రమ్'కి లింక్ ..?



సూపర్ స్టార్ రజినీకాంత్ అవైటెడ్ మూవీ "కూలీ" పై రోజు రోజుకీ హైప్ పెరుగుతోంది. తమిళ్ సహా తెలుగు ఆడియెన్స్ కూడా చాలా ఎగ్జైటెడ్ గా ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. అయితే లోకేష్ కనగరాజ్ సెట్ చేసిన స్టాండర్డ్స్ దెబ్బకి తన నెక్స్ట్ సినిమా ఏదైనా కూడా తన సినిమాటిక్ యూనివర్స్ కి కనెక్ట్ అయ్యి ఉందేమో అనే మాటే ఎక్కువగా వినిపిస్తుంది. అంటే లోకేష్ కానగరాజ్ నుంచి వస్తున్న కూలీకి అలాగే కమల్ హాసన్ తో చేసిన విక్రమ్ సినిమాకి లింక్ ఉందా అనే మాట ఎప్పుడు నుంచో ఉంది. అయితే లోకేష్ కంప్లీట్ గా రజినితో సినిమా సెపరేట్ అని చెప్పేసాడు. లేటెస్ట్ గా దీనిపై చేసిన మరో ఇంట్రెస్టింగ్ స్టేట్ మెంట్మ ఇప్పుడు వైరల్ గా మారింది. కూలీ కమల్ హాసన్ గారు చెయ్యలేరు అలాగే విక్రమ్ రజినీకాంత్ గారు చెయ్యలేరు సో రెండిటికీ ఎలాంటి సంబంధం లేదు. కూలీ పూర్తిగా కొత్త సినిమా అని తన సినిమాటిక్ యూనివర్స్ కి సంబంధం లేదని చెప్పేశాడు. దీంతో విక్రమ్ కి కూలీ కంటిన్యూషన్ కాదని క్లారిటీ వచ్చేసింది.

# తల్లి కావాలని ఉంది.. కానీ మృణాల్ ఠాకూర్



టాలీవుడ్ సక్సెస్ ఫుల్ హీరోయిన్స్ లిస్ట్ లో సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ కూడా ఉంటుంది. ఈఅమ్మడు తెలుగులో చేసిన 3 సినిమాల్లో రెండు సూపర్ హిట్ అయ్యాయి. థర్డ్ సినిమాలో కూడా తన వరకు ఓకే అనిపించుకుంది. ఐతే సినిమా రిజల్ట్ అనేది కమర్షియల్ సక్సెస్ మీద ఆధారపడి ఉంటుంది కాబట్టి మృణాల్ ఠకూర్ ఖాతాలో ఒక ఫ్లాప్ పడినట్టే లెక్క. ప్రస్తుతం ఈ బ్యూటీ అడివి శేష్ తో డెకాయిట్ సినిమా చేస్తుంది. ఆ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది. ఓవైపు తెలుగులో చేస్తూనే బాలీవుడ్ లో ఆఫర్లు కొట్టేస్తుంది మృణాల్. ప్రస్తుతం ఆమె నటించిన సన్నాఫ్ సర్దార్ 2 రిలీజ్ కి రెడీ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో మృణాల్ పెళ్లిపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. తనకు కూడా త్వరగా పెళ్లి చేసుకోవాలి, పిల్లలని కనాలని ఉంద.. తల్లి అవ్వాలని తానెప్పుడూ కలలు కంటానని చెప్పింది. ఐతే దానికి మాత్రం ఇప్పుడు టైం కాదట.. అందుకు తొందర లేదట. ప్రస్తుతం తన దృష్టి అంతా కూడా కెరీర్ మీద ఉందని.. అందుకే పెళ్లి, పిల్లలు విషయాల గురించి ఇప్పుడు అసలు ఆలోచించట్లేదని అంటుంది మృణాల్. దాదాపు పెళ్లిపై హీరోయిన్స్ అంతా చెప్పే ఆన్సర్ ఇదే కదా అనొచ్చు. కానీ మృణాల్ ఠాకూర్ ఇప్పుడప్పుడే స్థిర పడాలనే ఆలోచన లేదు కాబట్టే తాను పెళ్లిని కొన్నాళ్లు దూరం పెడుతున్నా అని అంటుంది. మృణాల్ కూడా పెళ్లి, పిల్లలు అంటే కెరీర్ కి ఎండ్ కార్డ్ పడినట్టే అని ఫిక్స్ అయ్యింది. అందుకే అలాంటి వాటికి కాస్త దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. అనుకున్నది



# పీఆర్ లేకుంటే కష్టమే: రెజీనా కసాండ్రా

ఈ రోజుల్లో సినీ ఇండస్ట్రీని నడిపించేదే సోషల్ మీడియా, పీఆర్ అనే అభిప్రాయం ఉంది. అది లేకుండా ఇక్కడ మనుగడ సాగించడం చాలా కష్టం అంటారు. ఐతే ఒకప్పుడు మాత్రం తనకు ఇవేవీ అవసరం లేదని భావించేదాన్నని.. కానీ చాలా లేటుగా ఇవి ఎంత అవసరమో తెలుసుకున్నానని అంటోంది కోలీవుడ్ స్టార్ హీరోయిన్ రెజీనా కసాండ్రా. తాను ఒక దశలో సినిమాలే మానేద్దామని అనుకున్నానని.. కానీ తర్వాత తన ఆలోచన మారిందని చెప్పుకొచ్చింది. తెలుగు సినిమాల్లో నటించడం తనకు సవాలుగా మారిందని.. ఆ ఇబ్బందిని కూడా కష్టపడి అధిగమించానంటోంది రెజీనా. "నాకు ఫిలిం బ్యాగ్రౌండ్ లేదు. ఇండస్ట్రీలో కష్టపడి ఎదిగాను. సినిమాల్లోకి వచ్చిన మొదట్లో సెట్‌కు వెళ్లడం, నటించడం, వచ్చేయడం.. ఇంతే అనుకునేదాన్ని. పీఆర్, సోషల్ మీడియా.. ఇవేవీ అవసరం లేదు అనుకునేదాన్ని. చాన్నాళ్లు వీటికి దూరంగా ఉండేదాన్ని. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి తప్ప పబ్లిసిటీ చూసి కాదు అనుకునేదాన్ని. కానీ కాలం గడిచేకొద్దీ వీటి అవసరం తెలిసి వచ్చింది. ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా వర్క్‌ను జనాల్లోకి తీసుకెళ్తున్నాను. కెరీర్లో ఒక దశలో నాకు విసుగొచ్చింది. 2015-16 టైంలో ఇక సినిమాలు చేయాలనిపించలేదు. నటన మానేయాలనుకున్నా. చేతిలో ఉన్న సినిమలు పూర్తి చేసి ఒక కెరీర్‌కు ముగింపు పలకాలనుకున్నా. కానీ 2018 నుంచి మళ్లీ నాకు అవకాశాలు వరుస కట్టాయి. అక్కడ్నుంచి భిన్నమైన పాత్రల్లో నటించడం మొదలుపెట్టా. తెలుగు సినిమాల్లోకి వెళ్లిన కొత్తలో చాలా ఇబ్బంది పడ్డా. నాకు తెలుగు రాదు. ఉదయం డైలాగులు ఇచ్చేవాళ్లు. వాటిని బట్టీబట్టి నటించడం కష్టమయ్యేది. కానీ తర్వాతి రోజుల్లో తెలుగు నేర్చుకున్నా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలుగుతున్నా" చెప్పుకొచ్చిందీ రెజీనా.


# దేశం కోసం

## ఇద్దరు వీరుల 'వార్ 2'



బాలీవుడ్, టాలీవుడ్ కలయికకు శ్రీకారం చుడుతూ జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో తెరకెక్కిన వార్ 2 ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. గతంలో వచ్చిన టీజర్ ఆశించిన స్థాయిలో అంచనాలు పెంచలేకపోయిన నేపథ్యంలో ఇప్పుడు అందరి కళ్ళు ట్రైలర్ మీద ఉన్నాయి. బిజినెస్, ఓపెనింగ్స్ లో దీనిది కీలక పాత్ర కావడంతో ఎలా ఉంటుందోననే ఎగ్జైట్ మెంట్ ఫ్యాన్స్ లో విపరీతంగా ఉంది. హిందీ సినిమా అయినప్పటికీ తెలుగు వెర్షన్ ని భారీ ఎత్తున రిలీజ్ చేసేందుకు ప్లాన్ జరగడానికి ఒకే కారణం తారక్. మరి ఇంత హైప్ మోస్తూ కూలితో తలపడుతున్న వార్ 2 శాంపిల్స్ ఎలా ఉన్నాయి. దేశంలో కోసం తన ఉనికిని సైతం వదులుకునేందుకు సిద్ధ పడే సిన్సియర్ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్). ఎలాంటి లక్ష్యమైనా సరే ఆయుధంగా మారేందుకు సిద్ధపడే మరో పవర్ ఫుల్ ఏజెంట్ విక్రమ్ (జూనియర్ ఎన్టీఆర్). ఈ ఇద్దరి టార్గెట్లు వేరుగా ఉంటాయి. శత్రువుల వల్ల ప్రమాదకర వలయాలు ఏర్పడతాయి. ప్రాణాలు పణంగా పెట్టే యుద్ధంలో భాగమవుతారు. వేర్వేరుగా ప్రయాణం చేస్తూ వచ్చిన కబీర్, విక్రమ్ చేతులు కలిపే సమయం వస్తుంది. అయితే పరిస్థితులు వాళ్ళను కొట్టుకునేలా కూడా చేస్తాయి. అసలు వార్ 2 ఎందుకు వచ్చింది, ఈ జంట ఎలాంటి విధ్వంసాలు చేసిందనేది తెరమీద చూడాలి. రెండు నిమిషాల నలభై సెకండ్ల వీడియోలో ఎక్కువ యాక్షన్ విజువల్స్ కే ప్రాధాన్యం ఇచ్చారు. బ్లాస్టులు, ఛేజులు, విమానాల మీద స్టంటులు, రన్నింగ్ ట్రైన్ మీద సాహసాలు ఇలా చాలానే పొందుపరిచారు. వార్, పఠాన్, ఏక్ దా టైగర్ పంథానే ఫాలో అయినప్పటికీ హృతిక్, తారక్ ఫేస్ అఫ్ అంచనాలు పెంచేలా ఉంది.

# పార్ట్ 2 ఉంటుంది.. కానీ



మొన్న విడుదలైన హరిహర వీరమల్లు పార్ట్ 1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ ప్రారంభ వసూళ్లు అదిరిపోయాయి. బాక్సాఫీస్ ఎదురు చూస్తున్న గ్రాండ్ ఓపెనింగ్స్ ని ప్రీమియర్ల నుంచే మొదలుపెట్టిన పవన్ కళ్యాణ్ నిన్న సక్సెస్ మీట్ కు స్వయంగా వచ్చి తన ఆనందాన్ని పంచుకున్నారు. రివ్యూలు, సోషల్ మీడియా రియాక్షన్లు, పబ్లిక్ టాక్ మిశ్రమంగా ఉన్నప్పటికీ టీమ్ మాత్రం బ్లాక్ బస్టరనే ధీమా వ్యక్తం చేస్తోంది. సెకండాఫ్ లో వచ్చిన విఎఫ్ఎక్స్ కంప్లైంట్స్ ని సరిచేసి రీ ప్లేస్ చేస్తున్నారని, ఒక పదిహేను నిమిషాల దాకా ట్రిమ్మింగ్ ఉండొచ్చనే టాక్ నిన్నటి నుంచే తిరుగుతోంది. ఈ రోజు షోలలో మార్పులు ఉంటాయేమో చూడాలి. హరిహర వీరమల్లు పార్ట్ 2కి బ్యాటిల్ ఫీల్డ్ అని నామకరణం చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడొచ్చిన ఫీడ్ బ్యాక్ తీసుకుని పార్ట్ 2కి జాగ్రత్త పడతామని పవన్ కళ్యాణ్ చెప్పారు. అందరూ రెండో భాగం ఎప్పుడని అడుగుతున్నారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పుకొచ్చారు. అయితే సీక్వెల్ తెరకెక్కడం కొన్ని సమీకరణాల మీద ఆధారపడి ఉంటుంది. మొదటిది ముందు పార్ట్ 1 పూర్తిగా బ్రేక్ ఈవెన్ దాటేసి రికవర్ కావాలి.

నష్టాలు లేకుండా గట్టెక్కాలి. ముఖ్యంగా నిర్మాత ఏఎం రత్నంకు కావాల్సినంత బడ్జెట్ పెట్టేంత భరోసా మార్కెట్ నుంచి దక్కాలి. అన్నింటికన్నా ఎక్కువగా పవన్ కళ్యాణ్ డేట్లు కావాల్సిన సమయంలో దొరకాలి. కానీ ప్రాక్టికల్ గా అంత ఈజీ కాదు కానీ అలాని అసాధ్యమూ కాదు. కాకపోతే బాహుబలి, పుష్ప, కెజిఎఫ్ రేంజ్ లో రెండో భాగం ఎప్పుడెప్పుడు వస్తుందా అనే రేంజ్ లో ఎగ్జైట్ మెంట్ కలిగించడంలో వీరమల్లు తడబడ్డాడు. ఆడియన్స్ లో ఈ ఫీలింగ్ తగ్గించగలిగితే ఆటోమేటిక్ గా రెండో భాగానికి డిమాండ్ ఏర్పడుతుంది. అసలే కామెంట్స్ ఎదురుకున్న అంశాల్లో క్లైమాక్స్ కూడా ఉంది. అక్కడి నుంచే పార్ట్ 2 కంటిన్యూ చేయాలి. ఈసారి స్క్రిప్ట్, విజువల్ ఎఫెక్ట్స్, క్యారెక్టరైజేషన్స్ మీద బలంగా వర్క్ చేయాలి. టైం లెక్క చేయకూడదు. ఇవన్నీ దాటుకుని పవన్ సహకారం అందుకుంటే కనక వీరమల్లు బ్యాటిల్ ఫీల్డ్ సాధ్యమే.

## కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

# అకస్మాత్తుగా తనిఖీ చేసిన

**కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం నాడు అకస్మాత్తు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్చారం ప్రాథమిక కేంద్రంలో వైద్య సేవలో పనితీరు బేష్ తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలి. మరియు సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి అన్ని వేళల్లో వైద్యాధికారులు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి మరియు సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలి శుక్రవారం కొల్చారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవ గురించి. వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఆస్పత్రిలోని రికార్డులు, రిజిస్టర్లు, గదులు, వార్డులను పరిశీలించారు. వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయో రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ సరైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం తథ్యం”

**- బోయినిపల్లి మండల భాజపా అధ్యక్షులు : ఎడపల్లి పరశురామ్**




**బోయినపల్లి,(ప్రశ్న న్యూస్)** బీజేపీ కాషాయ జెండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగురవేయడం ఖాయమని బీజేపీ బోయినిపల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ ధీమా వ్యక్తం చేశారు. బోయినిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఎన్నికల కార్యశాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు శ్రమించి బీజేపీ విజయాన్ని ఖాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్,బోయినిపల్లి మండల జెడ్పిటిసి ఎన్నికల ఇంచార్జి దుబాల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ “కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసింది. ఇప్పుడు మాయ మాటలు పనిచేయవు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారు,” అని విమర్శించారు. “గ్రామాల అభివృద్ధి వెనుక కేంద్రం మంజూరు చేసిన నిధులే ఉన్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరిట ఫైళ్లు తిప్పేసి చేతులు దులుపుతోంది,” అని మండిపడ్డారు. అభివృద్ధి ముసుగులో ప్రజల దృష్టిని మళ్లించే ‘ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్’ చేయడమే కాంగ్రెస్ వ్యూహమన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహచారి, భాజపా మాజీ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి కన్వీనర్ బొంగోని అశోక్ గౌడ్, బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇంచార్జిలు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్, రిమాండ్ కి తరలింపు

**- అక్రమంగా గంజాయి సేవించిన,**

**క్రయవిక్రయాలు జరిపిన, కఠిన చర్యలు తప్పవు**

**- వివరాలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) ముస్తాబద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సూర అజయ్, సుర ప్రదీప్ గూడెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరలకు అమ్ముతూ వాటితో జల్సాలు చేస్తుండేవారు. గూడెం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం దగ్గర ఒక ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 109 గ్రాముల గంజాయి ఉండగా అట్టి నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి ఈ రోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు. అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు.

యువత డ్రగ్స్ భారినపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పంపిణీ

# రేషన్ కార్డు అనేది నిరంతరం ప్రక్రియ

**ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి , కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ఉంటుందని సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల వంటివి పేదల ఆత్మగౌరవం పెంచే కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మరియు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కొల్చారం మండలం రైతు వేదికలో పాల్గొని ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల వంటివి పేదల ఆత్మగౌరవం పెంచే కార్యక్రమాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో కొల్చారం మండలం రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 2508 కొత్త రేషన్ కార్డులు జారీ చేయగా, వీటితోపాటు 10 వేల 500 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగిందన్నారుజిల్లాలో 87,491 మంది రైతులు ఖాతాల్లో 645 కోట్లు రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు నర్సాపూర్ నియోజకవర్గంలో 28,790 మంది రైతుల సంబంధించి 211 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారునర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డు ప్రతి ఒక్క పౌరునికి. ప్రామాణికం గా చెప్పుకోవచ్చు అన్నారు ఈనెల 25 నుండి 10వ తారీకు వరకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం శుభపరిణామం అన్నారు అనేక సంక్షేమ పథకాలకు ఆధారం రేషన్ కార్డు అన్నారు, సీఎంఆర్ఎఫ్ రాజీవ్ ఆరోగ్యశ్రీ వీటన్నిటికీ రేషన్ కార్డు తలమానికమన్నారు వడ్డీ లేని రుణాలు. నర్సాపూర్ నియోజకవర్గంలో మహిళలందరికీ అందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి,



జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి, డిప్యూటీ తాసిల్దార్ నాగ వర్ధన్ ఆర్ ఐ ప్రభాకర్ సంబంధిత ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలి సమస్యల పై తక్షణం స్పందించి

**వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశం**

**ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మరోసారి పరిశీలించాలి**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) దివ్యాంగురాలైన మహిళ తన ఇంటికి వెళ్ళేందుకు నాలా అడ్డుగా ఉందని, తనకు మంచినీటి కనెక్షన్ ఇవ్వలేదని, తన పురాతన పెంకుటిల్లు ఉన్నదని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ కు విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నాలాపై సిమెంట్ దిమ్మెను ఏర్పాటు చేయాలని, దివ్యాంగురాలుకు నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఎదురుగా నివాసం ఉంటున్న దివ్యాంగురాలు అయిన మహిళ హర్షం వ్యక్తం చేశారు. వన్ పల్లి ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులకు ఇలాంటి సమస్యలు ఉన్న పేదవారిని మరోసారి పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మట్టి అందించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలం తురకాశీపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలించిన కలెక్టర్**



ఎల్లారెడ్డిపేట(ప్రశ్న న్యూస్) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మట్టి అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రం, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల తురకాశీపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి సమస్య ఉన్నదని కలెక్టర్ దృష్టికీ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి కోసం సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా మండలాల తహసీల్దార్ల దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీఓలు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా నిర్మించుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా రాములవారికి అభిషేకం పూజలు



ఇందల్ వాయి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ఇందల్ వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో నూతన గ్రామ అభివృద్ధి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసుకొని శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ప్రధాన రామాలయం ప్రధాన అర్చకులు ఖండాలై గోపాల చారి దీపక్ అర్చకుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఇందల్వాయి వీడిసి అధ్యక్షులు రాజాపురం మహేందర్ నేతృత్వంలో గ్రామ అభివృద్ధి కోసం ఆయనని నియమించడం గర్వకారణం గ్రామం కోసం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంలో అన్నారు. తాజా మాజీ అధ్యక్షులు కలిసి రామాలయంలో నైవేద్యం వేసి పూజలు నిర్వహించి అనంతరం మాజీ అధ్యక్షులు జితేందర్ మాట్లాడుతూ ఈ శ్రావణ మాసంలో శుక్రవారం రావడం చాలా సంతోషకరమని జితేందర్ అన్నారు. ప్రతి ఒక్కరికి మేలు జరగాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది. ఈ సంవత్సరం పంటలు బాగా పండాలని ఊరంతా పిల్లా పాపలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతుని కోరడమైనది కార్యక్రమంలో మధుసూదన్ ఉప్పల్వాయి రాజేందర్ హనుమంతు బుట్టి మాణిక్యం దూస సంతోష్ శ్రీపతి జితేందర్ నిజాముద్దీన్ దాసరి అంజయ్య తాడేపు శివకుమార్ ఎడపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో అభివృద్ధిఅభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు తుడా చైర్మన్



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఘనంగా ప్రారంభమైన ఏ డే విత్ తుడా చైర్మన్ కార్యక్రమం శ్రీకాళహస్తి శాసనసభ్యులతో కలసి శ్రీకాళహస్తి నియోజకవర్గం లో పర్యటించిన తుడా చైర్మన్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం ఎమ్మెల్యే నిధులు తుడా నిధులతో శ్రీకాళహస్తికి మహర్దశ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అభివృద్ధి అజెండాగా తుడా పని చేస్తుంది తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏ డే విత్ తూడా చైర్మన్ అనే కార్యక్రమంలో భాగంగా తుడా పరిధిలోని 9 నియోజకవర్గాలలో స్థానిక శాసనసభ్యులతో కలిసి పర్యటించి సమస్యలను గుర్తించి వాటిని అక్కడే పరిష్కరించే విధంగా సరికొత్త కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మొదటగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా అధికారులతో కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గం చేరుకున్నారు. అక్కడ స్థానిక శాసనసభ్యులు మున్సిపల్ అధికారులు అందరూ కలిసి నగరంలో సమస్యలను గుర్తించేందుకు పర్యటించారు ముందుగా ఏపీ సీడ్స్ వద్దకు చేరుకొని అక్కడ ఉన్న పార్కును అభివృద్ధి తుడా నిధులతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అక్కడే స్వర్ణముఖి ఈట్ ఫుడ్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఇరువురు బైక్ పైన నగరంలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు తాగునీటి సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ఇరువురు అక్కడికక్కడే అధికారులను పిలిపించి. డ్రైనేజీ మరమ్మతులు, త్రాగునీటి పైప్లైన్ల కోసం ఎస్టిమేషన్లు తయారుచేసి ప్రతిపాదనలు సిద్ధం చేయమని ఆదేశించారు. అనంతరం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి చేరుకొని అక్కడి మౌలిక వసతుల కల్పన కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా తుడా నిధులతో ఆస్పత్రి ఆవరణలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని తుడా చైర్మన్ అధికారులకు ఆదేశించారు జయ రామారావు వీధిలో పురాతన డ్రైనేజీ కాలువ ల ను ఆధునికరించి డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి పరిశీలించారు పారిశుధ్య కార్మికుల ను డ్రైనేజ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తిరుపతి తుడా అధికారులను సన్మానించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తుడా నిధులతో పట్టణాన్ని ఆకర్షణయంగా చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన జరినామాలు ఉంటాయని హెచ్చరించారు. తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో డ్రైనేజీ కాలువ ల అభివృద్ధికి ఐదు కోట్లు నిధులు మంజూరు చేస్తామని గ్రీనరీ డెవలప్మెంట్ వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం అందిస్తామని తెలిపారు.

## బిజెపి పార్టీలో కష్టపడి పని చేస్తే సముచిత స్థానం. కోలా ఆనంద్



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయం నందు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమిటీలో శ్రీకాళహస్తి నియోజకవర్గనికి చెందిన 7 మంది బిజెపి నాయకులకు జిల్లా కమిటీలో కీలక పదవులు ఇవ్వడంతో జిల్లాకమిటీ సభ్యులను కోలా ఆనంద్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియ జేశారు . ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో కష్టపడిన వ్యక్తులకు గుర్తింపు లభిస్తుందని నిదర్శనం తిరుపతి జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమిటీలో శ్రీకాళహస్తి నియోజకవర్గనికి చెందిన ఏడు మంది బిజెపి కార్యకర్తలకు జిల్లా కమిటీలో కీలక పదవులు ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా కమిటీలో సభ్యులుగా ఉన్న శ్రీ కాళహస్తిని చెందిన బిజెపి నాయకులు , బీజేపీ పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో తీసుకుని వెళ్లి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా కృషి చేయాలని కోరారు. తిరుపతి జిల్లా బిజెపి కమిటీ సభ్యుడు కొండేటి గోపాల్ మాట్లాడుతూ. తిరుపతి జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి కమిటీలో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన ఏడు మంది వ్యక్తులకు కీలక పదవులు ఇవ్వడం ఆనందదాయకమన్నారు. తాను పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు, రాష్ట్రకమిటీ వారితో మాట్లాడి తమకు జిల్లా కమిటీలో పదవులు ఇప్పించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేళా గారు సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, జిల్లా కార్యదర్శి మల్లీశ్వరి, శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యుడు గరికపాటి రమేష్ బాబు, కార్యవర్గ సభ్యులు యతేందర్ రెడ్డి, రమణారెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య అస్తవ్యస్తం

## పాఠశాల ముందు బోర్డ్ ఏర్పాటు చేయని వైనం

- సుమారు 700 నుంచి 800 మంది విద్యార్థులు
- అన్ని అద్దె భవనాలే.. ఇరుకైన సందుల్లో పాఠశాలల నిర్వహణ
- ఏ చిన్న ప్రమాదం జరిగినా సేఫ్ గా బయటకెళ్లడం కష్టం
- ఆట విడుపు కోసం ఎక్కడా ఆట స్థలాలులేవు
- బోర్డు లేకపోవడంతో అనుమతి ఉందా లేదా అని అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానికులు

**చదువు సారేడు.. బలపాలు దోశడు.. అన్న చందంగా శ్రీచైతన్య ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలల పరిస్థితి అద్దం పడుతున్నది. మేడ్చల్ పట్టణంలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలకు ఎక్కడ కూడా సొంత భవనాలు లేవు. అద్దె భవనాల్లో అరకొర వసతులతో పాఠశాలలను నిర్వహిస్తున్నారు. కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 8.30 గంటలకు పాఠశాలలో అడుగుపెట్టిన విద్యార్థి సాయంత్రం 4 గంటల వరకు జైలు జీవితం గడిపినట్లుగానే విద్యార్థుల పరిస్థితి కడు దయనీయంగా మారింది. ఇంత జరుగుతున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యాసంస్థలు తమ పరిధిలో లేవు. కార్పోరేట్ సంస్థల జోలికి వెళ్లలేమన్న తరహాలో వ్యవహరించడంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** చదువు సారేడు...బలపాలు దోశెడు... అన్న చందంగా శ్రీచైతన్య ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలల పరిస్థితి అద్దం పడుతున్నది. మేడ్చల్ పట్టణ కేంద్రాల్లో నిర్వహిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థలకు ఎక్కడ కూడా సొంత భవనాలు లేవు. అద్దేభవనాలల్లో అరకొర వసతులతో పాఠశాలలను నిర్వహిస్తున్నారు. కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతి గదుల్లోనే కూర్చున్న విద్యార్థులకు కనీసం 45 నిమిషాల పాటు ఆటవిడుపుగా ఆటలాడించేందుకు శ్రీచైతన్య నిర్వహించే ఏ బ్రాంచ్లోను ఆటస్థలాలు లేవు. ఉదయాన్నే పాఠశాలకు వచ్చిన విద్యార్థులు ఆరుబయట ప్రార్థన చేసుకోవడానికి స్థలాలు లేక తరగతి గదుల్లోనే చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉదయం 8.30 గంటలకు పాఠశాలలో అడుగుపెట్టిన విద్యార్థి సాయంత్రం 4 గంటల వరకు జైలు జీవితం గడిపినట్లుగానే విద్యార్థుల పరిస్థితి కడు దయనీయంగా మారింది. ఇంత జరుగుతున్నా జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యాసంస్థలు తమ పరిధిలో లేవు. కార్పోరేట్ సంస్థల జోలికి వెళ్లలేమన్న తరహాలో వ్యవహరించడంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### అద్దె భవనాల్లో అరకొర వసతులు..

మేడ్చల్ పట్టణంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలన్ని అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థులు టాయిలెట్ వెళ్లడానికి కూడా




సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. కనీస వసతులు లేక బయటకు చెప్పుకోలేక నానా అవస్థలు పడుతున్నారు. మేడ్చల్ పట్టణం నుంచి మేడ్చల్ చెక్పోస్ట్ వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన పాఠశాల భవనాన్ని చూస్తే మాత్రం రెసిడెన్షియల్ భవనంలా కనిపిస్తుంది దగ్గరికి వెళ్తే మాత్రం ఆ భవనంలో ఉన్న పిల్లలను చూస్తే పాఠశాల భవనం అని అనిపిస్తుంది. బయటి నుంచి చూస్తే ఇవి పాఠశాల భవనాలేనా అనే అనుమానం ప్రతి ఒక్కరికి కలుగుతుంది.


### ఇరుకైనసందుల్లో నిర్వహణ :

### శ్రీచైతన్య పాఠశాలలు

దాదాపుగా ఇరుకు సందుల్లోనే నిర్వహిస్తున్నారు. మేడ్చల్ ప్రాంతంలో నిర్వహిస్తున్న పాఠశాలలు ఇరుకు సందుల్లోనే ఉన్నాయి. పాఠశాలను వదిలారంటే బయటకు వెళ్లడానికి కనీసం అరగంటకు పైగా సమయం పడుతుందంటే ఎంత చిన్న ఇరుకు సందుల్లో పాఠశాలలను నిర్వహిస్తున్నారో తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కార్పోరేట్ మోజులో తమ పిల్లలను పాఠశాలకు కాదు సెంట్రల్ జైలుకు పంపినట్లుగా విద్యార్థులు భావిస్తున్నారు. విద్యార్థులు తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధించే పాఠాలు అవలోకనం చేసుకోవాలంటే ప్రశాంతమైన వాతావరణం ఉండాలి. తరగతి గదుల్లోకి గాలి, వెలుతురు వచ్చేవిధంగా వెంటిలేషన్ బాగా ఉండాలి. కానీ పాఠశాలలన్ని కూడా అపార్ట్మెంట్లల్లో నిర్వహించడం వల్ల సరైన వెంటిలేషన్ లేక ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ దీపాలు వెలుగుతూనే ఉండాలి. మధ్యలో కరెంట్ పోయిందంటే చీకటికొట్టులో బంధించినట్లుగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

### కనీస వసతులు లేకున్నా... అనుమతులు ఎలా ఇచ్చారు.?

పాఠశాల నిర్వహణకు కనీస వసతులు లేకున్నా, విద్యాశాఖ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని.? పలు విద్యార్థి



సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఇరుకైన సందుల్లో సరైన వెంటిలేషన్ లేకుండా చీకటికొట్టులా ఉండే భవనాలకు అనుమతులు ఇవ్వడంలోనూ ఆంతర్యమేమిటని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. పాఠశాలకు అనుమతి ఇవ్వాలంటే ముందుగా విశాలమైన ఆటస్థలం ఉండాలి. కనీసం ఎకరంకు పైగా




విస్తీర్ణంలో మైదానం ఉంటేనే పాఠశాల నిర్వహణకు అనుమతులు ఇస్తారు. అంతేకాకుండా విద్యార్థులకు చదువుకోవడానికి సౌకర్యవంతంగా ఉండేలా వెంటిలేషన్ ఉండాలి. అలాగే పాఠశాలల్లో అంతస్థులు ఎక్కడానికి విశాలమైన మెట్లు ఉండాలి. ఇరుకు మెట్లతో విద్యార్థులు బయటకు వెళ్లాలంటే కూడా ఒకరినొక్కరు తోచుకుంటూ కిందపడిపోతామన్నట్లుగా దిగాలు చేస్తోంది. ఇన్ని సమస్యలున్నా విద్యాశాఖాధికారులు అనుమతులు ఎలా ఇచ్చారు.? అనేది ప్రశ్నార్థకంగా మారింది.

### పాఠశాలకు శ్రీచైతన్య అని బోర్డు పెట్టుకోలేని దుస్థితి

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో మేడ్చల్ పట్టణం నుంచి మేడ్చల్ చెక్పోస్ట్ వెళ్లేదారిలో ఉన్న ఏజీఎస్ వెంచర్లో ఏర్పాటు చేసిన డే %ు% రెసిడెన్షియల్ పాఠశాలలో శ్రీచైతన్య పాఠశాల అనే పేరు పెట్టుకోలేని దుస్థితి శ్రీచైతన్య యాజమాన్యానికి వచ్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికి మేడ్చల్ పట్టణంలో నిర్వహిస్తున్న పాఠశాల పేరు మీదనే ఈ పాఠశాల నడుస్తోందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. విద్యార్థుల నుంచి తీసుకునేది ఫీజుల వసూళ్లు అన్ని శ్రీచైతన్య పేరు మీదనే ఇస్తున్నారు. అసలు ఒక పాఠశాల నిర్వహణకు అనుమతులు ఇచ్చిన తర్వాత అదే పాఠశాల అందుబాటులో మరో పాఠశాల నిర్వహణ అనేది విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధమైనది. పైన పటారం... లోన లొటారం అన్నట్లుగా బయట చూస్తే హైస్కూల్ పేరుమీద బోర్డులు ఉంటాయి. లోపల మాత్రం అంతా శ్రీచైతన్య నిర్వహణే. ఇదంతా కూడా విద్యాశాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని ఆరోపణలు పెద్దఎత్తున వస్తున్నాయి. విద్యాశాఖ అధికారులకు ఇవేమి పట్టనట్లుగా నిర్లక్ష్యవైఖరితో వ్యవహరిస్తున్నారని ఇప్పటికే పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కనీస వసతులు లేని పాఠశాలలను సీజ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి

# వాహనదారులకు తప్పని తిప్పలు

## గుంతలతో ప్రమాదకరంగా మారిన వేములవాడ రహదారులు

- ప్రధాన మార్గాల్లో ప్రయాణం కత్తిమీద సాము
- నిత్యం ట్రాఫిక్ కు అంతరాయం
- సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం
- యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్

**వేములవాడ(ప్రశ్న న్యూస్)** వేములవాడ ప్రజలు,పర్యాటకులు విరివిగా తరలివచ్చే ప్రసిద్ధ దేవస్థానం,దక్షిణకాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడలో రహదారులు తీవ్ర అధ్వాన స్థితికి చేరిన నేపథ్యంలో పట్టణ వాసులు,పలువురు భక్తులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కోరుట్ల బస్టాండ్ కమాన్, తెలంగాణ చౌక్, రెండవ బైపాస్ బ్రిడ్జి మొదలైన ముఖ్య ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా గుంతల మయమై ఉండటం గమనార్హం. నిత్యం ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రయాణించే ఈ రహదారుల పరిస్థితి చూసి కూడా కొత్త రోడ్లు వెయ్యాలన్న చిత్తశుద్ధి లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### గుంతలతో ప్రమాదకరంగా మారిన రహదారులు..

వర్షాల కారణంగా కుంగిన రోడ్లపై గుంతలు ఏర్పడి, వాటిలో వర్షపు నీరు నిలిచిపోతుండడంతో వాహనదారులు ఏ మార్గం ఎంచుకోవాలో తెలియక అయోమయంలో పడుతున్నారు. నిత్యం వాహన రాకపోకలతో నిండే ఈ ప్రధాన రహదారులపై ప్రయాణించడం పలు ప్రమాదాలకు దారి తీస్తోంది. ఇంకా జరుగుతున్న గుంతలు పూడ్చి మరమ్మత్తులు చేయాలన్న చిత్తశుద్ధి అధికారులకు లేకపోవడం బాధాకరంగా మారింది. ప్రతిరోజు ద్విచక్ర వాహనంపై డ్యూటీకి వెళ్తున్నప్పుడు ఏ గుంతలో పడుతానో అన్న భయం వెంటాడుతోంది. వర్షం పడిన తర్వాత రోడ్డు స్థితి భయంకరంగా ఉంటుంది" అని ఓ ప్రైవేట్ ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రతి చోటా అశ్రద్ధే కనిపిస్తోంది..ప్రధానంగా**

కోరుట్ల బస్టాండ్ కమాన్ వద్ద,
తెలంగాణ చౌక్ వరకు ఉండే మార్గం,
రెండవ బైపాస్ బ్రిడ్జి వద్ద ప్రారంభమయ్యే రహదారి,
ఇవన్నీ మేజర్ ట్రాఫిక్ మార్గాలు అయినప్పటికీ, వీటిని మరమ్మతు చేయడం పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రమాదాలకు బలైన వాహనదారులు..



ఇప్పటికే గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు సంభవించాయని స్థానికులు చెబుతున్నారు. చిన్న చిన్న గాయాలతో తప్పించుకున్నా, ఎప్పుడైనా ప్రాణనష్టం సంభవించే పరిస్థితి ఉందని వారంటున్నారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులకు ఈ మార్గాలు తీవ్ర ముప్పుగా మారాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం..

మున్సిపల్,ఆర్ అండ్ బి శాఖలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. "ప్రతి ఎన్నికల సమయంలో రోడ్ల సమస్యపై హామీలు ఇస్తారు. కానీ హామీలు నెరవేర్చే పేరు మీద కనీసం ఈ గుంతలు పూడ్చడంలో కూడా చొరవ చూపడం లేదు" అంటూ స్థానిక పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు.

### రాత్రివేళలు.. మరింత భయంకరంగా..

ఉదయం సమయంలో గనుక గుంతలు కనబడినా, రాత్రివేళల్లో వీటిని గుర్తించడమే కష్టమవుతోంది. వీధి దీపాల వెలుతురు సరిగా లేకపోవడం, రోడ్డు గుంతల్లో నీరు నిల్వ ఉండటం వాహనాలు బోల్తా పడేందుకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. "చీకట్లో వెళ్తున్నప్పుడు బ్రేక్ వేయడానికి ముందే బైక్ గుంతలో పడిపోతుంది. చిన్న పిల్లలు, మహిళలు ప్రయాణించేవారు ఎవరైనా గాయపడితే ఎవరు బాధ్యత వహిస్తారు.?" అంటూ వాహనదారులు ప్రశ్నించారు.

### వర్షాకాలంలో మరింత భయానక పరిస్థితులు..

వర్షాల ప్రభావం వల్ల రోడ్లపై నీటి నిల్వ పెరుగుతోంది.



వాహనదారులకు ఏ దారిలో వెళ్లాలో స్పష్టత లేక, రోడ్డుపై ట్రాఫిక్ ఆగిపోవడమే కాకుండా, వాహనాలు ఇరుక్కొని



నిలిచిపోతున్నాయి. ఒకవైపు వర్షం, మరోవైపు గుంతలు, ప్రయాణాన్ని మరింత క్లిష్టంగా మార్చేస్తున్నాయి.
ప్రజల డిమాండ్ – తక్షణం చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి

- రహదారుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలి
- గుంతలను తాత్కాలికంగా అయినా పూడ్చాలి
- నిత్యం ట్రాఫిక్ ఉండే మార్గాలకు ప్రాధాన్యతనిస్తూ మెరుగు పరిచే పనులు చేపట్టాలి
- వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి నిల్వలు ఉండే ప్రాంతాలకు డ్రైనేజీ ఏర్పాటు చేయాలి

### చివరిగా..

వేములవాడ ప్రాచీన ఆలయం ఉన్న పుణ్యక్షేత్రం మాత్రమే కాదు. ప్రజల జీవన మార్గంగా మారిన పట్టణం.ఇలాంటి చోట రహదారులు ఇలా శోచనీయ స్థితిలో ఉండడం తగదు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం ఇప్పటికైన స్పందించి, ప్రజల ప్రయాణం సురక్షితంగా, సులభంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోని యుద్ధ ప్రతిపాదికన గుంతలను శాశ్వతంగా పూడ్చి మరమ్మత్తులు చేసి లేదా కొత్త రోడ్లు వేయాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# అమ్ముకుందామని ఆశపడ్డారు పట్టుకున్నారని బాధపడ్డారు

### పుస్తకాలను పట్టుకున్న డివైఎఫ్ఐ నాయకులు



**ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్)** పుస్తకాల అమ్ముకొని నాలుగు రూపాయలు వెనకేసుకుందామంటే డివైఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పట్టుకొని, నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను



విద్యార్థులకు అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపిస్తూ ఎంఈఓకు, మీడియాకు సమాచారం అందించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం మాజీ జెడ్పిటిసి కార్యాలయం పక్క షట్టర్లో పుస్తకాలను డంపు చేసి విద్యార్థులకు వారే స్వయంగా అధిక ధరలకు అమ్ముతున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ మండిపడ్డారు. శ్రీ చైతన్య యాజమాన్యంపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు. అదేవిధంగా ఎంఈఓ ఆఫీసుకు కూత వేటు దూరంలో పుస్తకాలు అమ్ముతుండడం అధికారులకు ఎందుకు తెలియడం లేదని ప్రశ్నించారు. వెంటనే పుస్తకాల స్టోర్ను సీజ్ చేసి విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోలేదని అన్నారు.

# తెలంగాణ క్యాబినెట్ భేటీ వాయిదా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ క్యాబినెట్ సమావేశం వాయిదా పడింది. శుక్రవారం సెక్రటరియేట్ లో జరగాల్సిన మంత్రివర్గ సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం జరగాల్సి



ఉంది. కానీ మంత్రులంతా ఢిల్లీలో ఉండటంతో కేబినెట్ భేటీని వాయిదా వేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొంటున్నారు. దాంతో మంత్రివర్గ సమావేశం వాయిదా వేసినట్లు తెలుస్తోంది. కేబినెట్ భేటీని సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే అవకాశముంది.

# కుల సర్వే ఎక్స్ రే కాదు... సీటీ స్కాన్ కూడా కాదు

### - ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులసర్వే తప్పుల తడకగా ఉందని మండిపడ్డారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత. కుల సర్వేను కాంగ్రెస్ పార్టీ సమాజపు ఎక్స్ రే అనడాన్ని తప్పుబట్టారు. "అది ఎక్స్ రే కాదు.... కనీసం సీటీ స్కాన్ కూడా కాదు" అని కవిత ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న రేర్ డేటా నిజమైతే వెంటనే దాన్ని బయటపెట్టాలి. గ్రామ పంచాయతీలు, కులాల వారీగా కుల సర్వే వివరాలను బయటపెట్టాలని రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత సవాల్ విసిరారు. కులసర్వే పారదర్శకంగా జరగలేదు. అందులో ఎన్నో లోపాలున్నాయి. 2014లో 52 శాతమున్న బీసీల జనాభా 2024కు 46 శాతానికి ఎలా తగ్గిందని ప్రశ్నించారు. దీన్నిబట్టే ప్రభుత్వం చేపట్టిన కుల సర్వేకు విలువ లేకుండా పోయిందన్నారు కవిత. గ్రామాల వారీగా వివరాలు బయటపెడితే దూద్ కా దూద్.. పానీ కా పానీ తేలిపోతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588